ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, మే 1, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## రాష్ట్రంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం

**భారత్‌ను అప్పుల ఊబిలోకి నెట్టిన కాంగ్రెస్**

- అమబద్దాలు, ఓటుబ్యాంక్ రాజకీయాలు
- బిజెపి పదేళ్లలో దేశం ఎంత అభివృద్ధి
- డబుల్ ఆర్ ట్యాక్స్‌తో కాంగ్రెస్ వసూళ్లు
- మరోమారు బిజెపికి ఓటేస్తే మరింత అభివృద్ధి
- మెదక్ ప్రచారంలో ప్రధాని మోడీ పిలుపు

**తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో ఎన్నికల వేడి కొనసాగుతూనే ఉంది. ఎన్నికలకు మరికొన్ని రోజులే సమయం ఉండటంతో అన్ని పార్టీలు ప్రచారంలో జోరు పెంచేశాయి. ఈ తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు విచ్చేశారు.**

మెదక్,ఏప్రిల్30 : తెలంగాణలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లోఎక్కువ సీట్లు దక్కించుకోవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు పావులు కదుపుతున్నారు. ఇందుకోసం ఢిల్లీ నుంచి నేతలు తెలంగాణలో వాలిపోతున్నారు. ఇప్పటికే కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా.. తాజాగా మోదీ విచ్చేశారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, మెదక్ అభ్యర్థి రఘునందన్‌రావుకు

మిగతా 2 లో



## కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ

- రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారలకు తెగింపు
- ఫేక్ వీడియోపై తీవ్రంగా స్పందించిన అమిత్ షా
- రిజర్వేషన్ల బలోపేతం బిజెపికే సాధ్యం అని వెల్లడి
- మతపరమైన రిజర్వేషన్లను అంగీకరించబోమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్30 : రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారలకు తెగించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. దిగజారుడు రాజకీయాలకు ఇది పరాకాష్టగా చెప్పుకొచ్చారు. అమిత్ షా చెప్పినట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. తాజాగా అమిత్ షా దీనిపై స్పందిస్తూ.. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆ పార్టీ

మిగతా 2 లో

## కేసీఆర్‌ను కూటమిలో కలవనివ్వం

**ఆ ఇంటిపైవాలిన కాకి కాంగ్రెస్ గోడపై వాలితే కాల్చి పడేస్తాం**

- పన్నెండు సీట్లు వస్తే బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా?
- కేసీఆర్.. ఇక నీ జీవితంలో పదవిని కళ్లతో చూడలేవ్
- ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు ఇచ్చింది గాడిద గుడ్డే
- గుజరాత్ పెత్తనానికి.. తెలంగాణ పౌరుషానికి మధ్య పోరు
- బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు కేసీఆర్ తిట్టే తిట్లే మోదీ తిట్టారు
- జమ్మికుంట, రేగొండ, బాలాపూర్, ఎన్టీఆర్ నగర్‌ల్లో రేవంత్



**కేసీఆర్‌ను ఇండియా కూటమిలోకి రానివ్వబోమని.. ఆయనఇంటి మీద వాలిన కాకి కాంగ్రెస్ గోడ మీద వాలినా కాల్చివేస్తామని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ బీజేపీతో చీకటి ఒప్పందం కుదుర్చుకుని కాంగ్రెసను ఓడించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అందుకే ఆయన ఖమ్మం సభలో.. కాంగ్రెసకు ఈ ఎన్నికల్లో 40 సీట్లు రావని, బీజేపీకి 200 సీట్లలోపే వస్తాయని, రాష్ట్రంలో తమకు 12 సీట్లు ఇస్తే సంకీర్ణంలో చేరి నామాను కేంద్రమంత్రి చేస్తామని అన్నారని దుయ్యబట్టారు.**

కరీంనగర్, ఏప్రిల్ 30 : "బీఆర్ఎస్‌కు 12 సీట్లు వస్తే కేంద్రంలో అధికారంలోకి వస్తుందా?" అని రేవంత్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో, భూపాలపల్లి జిల్లా రేగొండలో జరిగిన జనజాతర సభల్లో, హైదరాబాద్‌లోని బాలాపూర్, ఎన్టీఆర్‌నగర్‌లో నిర్వహించిన రోడ్‌షోల సందర్భంగా ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ పౌరుషాన్ని

మిగతా 2 లో



## 'ఆర్‌ఆర్ ట్యాక్స్' నిజమైతే ఈడీ, ఐటీని దించండి..

**మోదీ సర్కార్‌కు కేసీఆర్ డిమాండ్.**

- స్వతంత్ర వ్యవస్థలన్నీ కేంద్రం అధీనంలోకి
- గోదావరి నీటిని కర్ణాటక, తమిళనాడుకు తరలించేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు
- అడ్డగోలు హామీలతో ఓట్లు కొల్లగొట్టి.. రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్
- ఉచిత బస్సు ప్రయాణం పేరుతో ఆటోవాలాల బతుకులు ఛిద్రం చేశారు
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటేస్తే గోదాట్లో వేసినట్లే: బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్
- కొత్తగూడెంలో రోడ్ షో, కార్నర్ మీటింగ్

కొత్తగూడెం, ఏప్రిల్ 30 : తెలంగాణ ప్రాంతంలోని గోదవరి నదీ జలాలను తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలించేందుకు ప్రఽధాని నరేంద్ర మోదీ కుట్రలు చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణలో 'ఆర్‌ఆర్ ట్యాక్స్'ను వసూలు చేస్తున్నారంటూ మోదీ అన్నారని.. అదే నిజమైతే ఈడీ, ఐటీ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డిపై దర్యాప్తు

మిగతా 2 లో

## టెన్త్ ఫలితాలు విడుదల

- ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదు
- మళ్లీ అమ్మాయిలదే హవా,, నిర్మల్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు

**తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పది ఫలితాలను విడుదల చేశారు. టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు.**



హైదరాబాద్,ఏప్రిల్30 : టెన్త్ ఫలితాల్లో నిర్మల్ జిల్లా 99.05 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 65.10 శాతంతో వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. సిద్దిపేట 98.65 శాతంతో రెండో స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 శాతంతో మూడు స్థానంలో నిలిచింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి కూడా పదో తరగతి ఫలితాల్లో

మిగతా 2 లో

## ట్రస్మా విద్యా సంస్థలకు అభినందనలు

**రాష్ట్ర అధ్యక్షులు సాధుల మధుసూదన్**

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: పదవ తరగతి ఫలితాల్లో ట్రస్మా విద్యా సంస్థలు విజయ ఢంకా మోగించాయని ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షులు సాదుల మధుసూదన్ అన్నారు. రాష్ట్రంలో మొత్తం 4,94,207 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 91.31 శాతం ఫలితాలు సాధించారని చెప్పారు. అయితే 10 జీపీఏ సాధించిన విద్యార్థులు రాష్ట్రంలో 8,883 మంది ఉండగా వీరిలో 7,635 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన వారు కావడం గర్వకారణం అని చెప్పారు. దీనని బట్టి క్వాలిటీ ఎడ్యుకేషన్ కు ట్రస్మా విద్యాసంస్థలు కేరాఫ్ అడ్రస్ కా ఉన్నాయన్న నిజం మరోసారి నిరూపితం అవుతున్నదని చెప్పారు. బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ వల్లనే రాష్ట్రంలో మొత్తం క్వాలిటీ ఎడ్యుకేషన్ లభిస్తున్నదని చెప్పారు. 10 జీపీఏ సాధించడంలో ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు తమ పిల్లలకు చక్కటి బోధన అందించడం వల్లనే సాధ్యమైందని ఆయన అభిప్రాయపడ్డారు.



# పదవ తరగతి ఫలితాలలో లార్డ్స్ పాఠశాలల విజయ దుందుభి













వార్త మిర్రర్ : లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు ఈ రోజు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,విజయకేతనం ఎగురవేశారు. మొత్తం 138 మంది విద్యార్థులు A1 గ్రేడ్ ను సాధించి లార్డ్స్ ప్రభంజనాన్ని మరోసారి నిరూపించారు. లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం లో లార్డ్స్ స్కూల్ ది అందెవేసిన చెయ్యి అన్నారు. ఈ సంవత్సర ఫలితాలలో అదే మరోసారి రుజువైందన్నారు. విజయకేతనం ఎగురవేసిన విద్యార్థులను లార్డ్స్ స్కూల్ యాజమాన్యం అభినందించారు. పాఠశాల ప్రాంగణమంతా విజయ కేరింతలతో, హర్షధ్వానాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



## చంద్రబాబు ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేశారు... మెగా డీఎస్సీ పైనే తొలి సంతకం: లోకేశ్

### కూటమి మేనిఫెస్టోపై లోకేశ్ స్పందన

### సూపర్-6 పేరిట హామీలు ఇచ్చారన్న లోకేశ

### యువతీయువకులకు ఉద్యోగాలపై భరోసా

ఇవాళ చంద్రబాబు ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేశారని నారా లోకేశ్ వెల్లడించారు. అందులో బాబు సూపర్-6 పేరిట హామీలు ఇచ్చామని తెలిపారు. అందులో మొదటి హామీ ప్రకారం... టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో నిరుద్యోగ యువతీయువకులకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం అని లోకేశ్ ప్రకటించారు. ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి అందిస్తామని తెలిపారు. మెగా డీఎస్సీ పైనే తమ ప్రభుత్వ తొలి సంతకం ఉంటుందని స్పష్టం చేశారు. ప్యూన్ నుంచి కానిస్టేబుల్, గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల వరకు సింగిల్ జాబ్ క్యాలెండర్ ఇస్తామని వెల్లడించారు. యువత ఉద్యోగాల కోసం వెతుక్కోవాల్సిన పనిలేదని, గూగుల్ ను శోధించాల్సిన అవసరం లేదని, సింగిల్ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామని నారా లోకేశ్ భరోసా ఇచ్చారు.



## ఇండిపెండెంట్‌లకు గ్లాసు గుర్తు కేటాయించడంపై సీఈసీకి టీడీపీ ఫిర్యాదు

### జనసేన పోటీ చేయని చోట్ల ఇండిపెండెంట్లకు గ్లాసు గుర్తు

### ఓటర్లలో వైసీపీ గందరగోళం సృష్టిస్తోందన్న కనకమేడల

### పెన్షన్ల పంపిణీకి కూడా ఏర్పాట్లు చేయలేదని విమర్శ

ఏపీ ఎన్నికల్లో జనసేన గుర్తు గాజు గ్లాసును ఇండిపెండెంట్లకు కూడా కేటాయిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ ఫిర్యాదు చేశారు. దీంతోపాటు, మే నెలలో ఇవ్వాల్సిన పెన్షన్లకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేయకపోవడంపై కూడా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా పోటీ చేస్తున్నాయని... జనసేన పోటీ చేస్తున్న చోట కూడా ఇండిపెండెంట్ అభ్యర్థులకు గ్లాస్ గుర్తును కేటాయిస్తున్నారని విమర్శించారు. వైసీపీ నేతలు కావాలనే కొన్ని చోట్ల ఇండిపెండెంట్ అభ్యర్థులతో పోటీ చేయిస్తున్నారని దుయ్యబట్టారు. కొన్ని చోట్ల రిటర్నింగ్ అధికారులు కూడా వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని కనకమేడల అన్నారు. ఓటర్లలో గందరగోళం సృష్టించి... దాని ద్వారా లబ్ధి పొందాలని వైసీపీ యత్నిస్తోందని విమర్శించారు. జనసేన పోటీ చేయని చోట ఇతరులకు గ్లాస్ గుర్తును కేటాయించేలా వైసీపీ వ్యవహరించిందని అన్నారు. సకాలంలో పెన్షన్లను ఇవ్వకుండా... పెన్షనర్లను రెచ్చగొట్టి ఓట్లు పొందాలని జగన్ కుట్ర పన్నుతున్నారని చెప్పారు. కొందరు ఎన్నికల అధికారులు జగన్ పట్ల భక్తిని ప్రదర్శిస్తున్నారని అన్నారు.



## ఆ మాట చెప్పిన రేవంత్ రెడ్డి గద్దలను మాత్రం ఎత్తుకెళ్లారు: హరీశ్ రావు

కేసీఆర్ ఇంటిపై వాలిన కాకిని తన ఇంటిపై వాలనీయనన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి మాత్రం గద్దలను ఎత్తుకెళ్లారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సీఎం ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ కేసీఆర్ ఇంటిపై వాలిన కాకి తన ఇంటిపై కూడా వాలవద్దని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు ఎంపీ అభ్యర్థులు బీఆర్ఎస్ నుంచి వెళ్లిన వారేనని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎమ్మెల్యేలను కూడా చేర్చుకున్నారని గుర్తు చేశారు. అలాంటి ముఖ్యమంత్రి కాకులను వాలనీయనని అనడం విడ్డూరమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి, సీఎం రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ, చేతలు తక్కువ అన్నారు.


## మోదీ.. దమ్ముంటే రేవంత్‌పై ఈడీ వెయ్

### కొత్తగూడెం రోడ్‌షోలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 30 : ప్రధాని నరేంద్రమోదీ, సీఎం రేవంత్‌రెడ్డి ఇద్దరూ ఒకటేనని, పైకి మాత్రమే వేర్వేరుగా కనిపిస్తున్నట్టు నాటకాలు అడతారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ధ్వజమెత్తారు. ఇద్దరూ మిలాఖత్ కాకపోతే రేవంత్‌పై విచారణకు ఆదేశించాలని, ఆర్ఆర్ ట్యాక్స్‌పై ఈడీతో విచారణ జరిపించాలని మోదీని డిమాండ్ చేశారు. వీరిలో ఎవరికి ఓటేసినా గోదావరిలో వేసినట్టేనని, రాష్ట్రానికి ఎలాంటి లాభం ఉండబోదని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ కథ అయిపోయిందని.. తెలంగాణ కోసం, తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. మంగళవారం కొత్తగూడెం రోడ్‌షోలో కేసీఆర్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ ఆందోల్ సభలో మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి 'ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని అన్నారని, అది నిజమే అయితే, ఇద్దరూ మిలాఖత్ కాకపోతే వెంటనే రేవంత్‌పై విచారణకు ఆదేశించాలని మోదీని డిమాండ్ చేశారు. వెంటనే ఈడీ, ఐటీని దించాలని, ఎక్కడెక్కడ దొంగతనం జరిగిందో పట్టుకోవాలని సవాలు విసిరారు. ఇవన్నీ మోదీకి చేతకాకే మీదికి నాటకాలు ఆడుతున్నారని, కచ్చితంగా ఇద్దరూ ఒక్కటేనని పేర్కొన్నారు.

## చంద్రబాబును నమ్మితే గోవిందా గోవిందా: జగన్



చంద్రబాబును నమ్మి ఓటు వేస్తే.. బిందెడు పన్నీరు బూడిదలో కలిపినట్టేనని, ఆయనను నమ్మటమంటే కొండచిలువ నోట్లో తల పెట్టినట్టేనని ఏపీ సీఎం జగన్ తీవ్ర వ్యాఖ్యాలు చేశారు. వైసీపీ ఎన్నికల ప్రచార భేరీ రెండో రోజు సందర్భంగా సోమవారం ఉత్తరాంధ్ర అనకాపల్లి జిల్లా చోడవరం కొత్తూరు జంక్షన్ లో జరిగిన సభలో జగన్ మాట్లాడారు. సభలో జన జాతర కనిపించింది. జగన్ ఆంద్యంతమూ ప్రజలను ఆకట్టుకునే రీతిలో ప్రసంగించారు. మరీ ముఖ్యంగా గోవిందా.. గోవిందా నామస్మరణతో జనాన్ని ఉర్రూతలూగించడమే కాదు.. అందరినీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం జరిగే ఎన్నికలు ఎంపీలు, ఎమ్మెల్యేల కోసం కాదు, ప్రతి పేదింటిలో అభివృద్ధి, ప్రతీ పేద కుటుంబం తలరాతను నిర్ణయించే ఎన్నికలన్నారు. జగన్ కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని, పొరపాటున చంద్రబాబుకి ఓటేస్తే పథకాలన్నీ ఆగిపోతాయని సీఎం వివరించారు. చంద్రబాబును నమ్మితే.. మోసంతో ప్రజలు ఎలా అతలాకుతలం అవుతారో? నమ్మించి ఏమేమి గోవిందా చేశాడో గుర్తు చేసుకుందామని.. 2014 ముఖ్య హామీలంటూ ఇదే.. అంటూ చంద్రబాబు సంతకం చేసి పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీ సహా మూడు ఫోటోలతో హామీల పాంప్లెట్ చూపిస్తూ గుర్తుందా అని సీఎం జగన్ ప్రశ్నించారు.



## బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో విడుదల..

అమరావతి: ఏపీ ఎన్నికల కు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోను మంగళవారం విడుదల చేసింది. ఉండవల్లిలో టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల నేతలు దీన్ని ఆవిష్కరించారు. చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, భాజపా రాష్ట్ర ఇన్చార్జ్ సిద్ధార్థనాథ్ సింగ్ ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మ్యానిపెస్టలోని ముఖ్యమైన హామీలు ..**

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.. దీపం పథకం కింద ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం.. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు అందజేత.. నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3 వేల చొప్పున భృతి.. యువతకు ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు.. ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి కనెక్షన్. స్వచ్ఛమైన తాగునీటి సరఫరా.. 'తల్లికి వందనం' కింద చదువుకుంటున్న పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం.. రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం.. ఆక్వారైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్.. ప్రతి పేద కుటుంబానికి రెండు సెంట్ల ఇంటి స్థలం. నాణ్యమైన సామగ్రితో మంచి ఇంటి నిర్మాణం.. ఇసుక ఉచితం.. భూ హక్కు చట్టం రద్దు.. సముద్ర వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20వేల సాయం.. ఇసుక ఉచితం.. భూ హక్కు చట్టం రద్దు.. సముద్ర వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20వేల సాయం.. బోట్ల మరమ్మతులకు ఆర్థిక సాయం.. చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు.. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం. వృద్ధాప్య పింఛను నెలకు రూ.4వేలు, పెంచిన పింఛను ఏప్రిల్-2024 నుంచి అమలు. బీసీలకు 50ఏళ్లకు నెలకు రూ.4వేల పింఛను. రాజధానిగా అమరావతి కొనసాగింపు. కలలకు రెక్కలు పథకం ద్వారా వడ్డీలేని రుణాలు. ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలకు రూ.10లక్షల రాయితీ, ఎన్డీయే తెచ్చిన 10శాతం ఈబీసీ రిజర్వేషన్లు అమలు. చట్టసభల్లో బీసీలకు 18శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రంతో సంప్రదింపులు, బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.1.50లక్షల కోట్లు ఖర్చు. ఉద్యోగుల సీపీఎస్ సమీక్షించి సరైన పరిష్కార మార్గం సూచిస్తాం. ఔట్ సోర్సింగ్, అంగన్వాడీ ఉద్యోగులకు న్యాయం చేస్తాం. వాలంటీర్లకు రూ.10వేల గౌరవ వేతనం. కాపు సంక్షేమం కోసం రూ.15వేల కోట్లు ఖర్చు చేస్తాం. ఆదరణ పథకం కింద ఏటా రూ.5 వేల కోట్లతో పరికరాలు. అగ్రవర్ణాల్లో ఉండే పేదలకు కూడా న్యాయం చేస్తాం. దోబీ ఘాట్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25 వేల గౌరవ వేతనం. గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10శాతం రిజర్వేషన్లు. చేనేత మరమగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.

వార్త మిర్రర్

బుదవారం, మే 1, 2024



## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో
## 100% మార్కులు సాధించిన లయోలా పాఠశాల విద్యార్థులు

ఎల్బీనగర్ 30 ఏప్రిల్ రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వనస్థలిపురం లయోలా పాఠశాల విద్యార్థులు 100% ఫలితాలు సాధించి తమ సత్తాను చాటుకున్నారు.ఈ సందర్భంగా జిపిఏ పదికి పది పాయింట్లు సాధించిన లయోలా విద్యాసంస్థల ఆర్.వెంకట్రావు పూల బోకే అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఎలాంటి లావాపేక్ష లేకుండా చదువు పట్ల ఆసక్తి కలిగిన ఎంతోమంది పేద మధ్యతరగతి చక్కటి రాయితీలను కల్పిస్తూ వారి ఉన్నత శిఖరాల అధిరోహణ కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందిస్తూ తమ వంతు కృషి చేస్తున్నామని వెంకట్రావు గుర్తు చేశారు.



## బిఆర్ఎస్ ని విడి కాంగ్రెస్ లోకి బారి చేరికలు
### కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన
### ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలములోని వడ్లూరు గ్రామంలో కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టి అభ్యర్థి "వెలిచాల రాజేందర్ రావు ని బలపరచడానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలో ప్రతి గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.బి ఆర్ ఎస్ విడి కాంగ్రెస్ పార్టీలోకి బెజ్జంకి మాజీ సర్పంచ్ ద్యావనపల్లి మంజుల-శ్రీనివాస్, తిమ్మాయపల్లి మాజీ సర్పంచ్ కవ్వ లింగారెడ్డి బెజ్జంకి క్రాసింగ్ మాజీ సర్పంచ్ బోల్లవేణి రాజయ్య, మాజీ చాడగొండ రవీందర్ ,లింగాల కల్పన శంకర్ బాబు మాజీ వార్డ్ మెంబర్ లు బెజ్జంకి,పద్మశాలి కుల సంఘం నాయకులు,కార్యకర్తలు పలువురు బిఆర్ ఎస్ విడి కాంగ్రెస్లోకి చేరగా వారికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి ప్రతి ఒక్క నాయకులు,కార్యకర్తలు సైనికుడిగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి బెజ్జంకి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బెజ్జంకి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పదవ తరగతి వనస్థలిపురం భాష్యం విద్యార్థుల ప్రభంజనం

ఎల్బీనగర్ 30 ఏప్రిల్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వనస్థలిపురం ప్రభంజనం సృష్టించారు. 38 మంది విద్యార్థులు %+ూా% 10/10 పాయింట్లు సాధించారు. 23 మంది విద్యార్థులు 9.8. పాయింట్లు సాధించగా 22 మంది విద్యార్థులు 19 మంది విద్యార్థులు 9.5 పాయింట్లు సాధించి తమ సత్తాను చాటారు. 176 మంది విద్యార్థులు తొమ్మిది పాయింట్లకు పైగా మార్కులు సాధించి మరోసారి తమ ప్రతిభను కనబరిచారు.చక్కటి ప్రతిభను కనబరిచిన పాఠశాల యజమాన్యం పూల బోకెలను అందజేసి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ 9.2 పాయింట్లు సాధించి 100% ఉత్తీర్ణతతో తమ పాఠశాల విద్యార్థులు తమ సత్తాని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాలల అంకమ్ రావు ప్రిన్సిపాల్ సుజాత లిటిల్ చాన్స్ స్కూల్ ప్రిన్సిపల్ హేమా తదితరులు పాల్గొన్నారు. తమకు అన్ని విధాల సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను కృతజ్ఞతలు తెలిపారు.



## మానవత్వం చాటుకున్న మేముసైతం స్వచ్ఛంద సేవా సంస్థ -
## దహన సంస్కారాలకు 7500/- విరాళంలి-

మందమర్రి ఏప్రిల్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణం లోని లోని రామన్ కాలనీ కీ చెందిన మామిడాల అమృతమ్మ సోమవారం రాత్రి అనారోగ్యం తో మృతిచెందగా నిరుపేద కుటుంబం కావడం దహన సంస్కారాలను నిర్వహించేందుకు డబ్బులు లేక పోవడంతో స్థానికుల ద్వార సమాచారం తెలుసుకొని మేముసైతం స్వచ్ఛంద సంస్థ సభ్యులు దహన సంస్కారాలు నిర్వహించేందుకు మంగళవారం ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు బూబత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ మృతురాలు కటిక నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలు ఇబ్బంది లేకుండా తమవంతుగా దాతల సహకారంతో సేకరించిన 7500 రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని అన్నారు.

## కార్మిక, కర్షకులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ (మే డే) శుభాకాంక్షలు...
## తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు శోభన్ రెడ్డి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 30... మే డే సందర్భంగా కార్మికులు, కర్షకుల%శీ%దరికీ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వారు తార్నాకలోని క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ద్వారా కార్మికులకు, ఉద్యోగులకు మరియు వివిధ శాఖల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్న గ్రేడ్ 1 స్థాయి ఉద్యోగులు మొదలుకొని సఫాయి సోదరుల దాక ప్రతీ నెల మొదటి తారీకునే వేతనాలు అందించడమనేది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రజా పాలన ద్వారా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా కార్మిక లోకానికి పూర్తి స్థాయిలో లబ్ది ఫలాలు చేకూరెలా ప్రభుత్వం కృషి చేస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని పేర్కొన్నారు..ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మిక, కర్షక సోదర సోదరిమనులందరికీ వారు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ (మే డే ) శుభాకాంక్షలు తెలిపారు.

## మహాజన్ సంపర్క అభియాన్-కిష్టంపేట, అల్లీపూర్ లో ఇంటింటికి బిజెపి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 30 భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయికల్ మండల%శీ% కిష్టంపేట్,అల్లీపూర్ గ్రామాలలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కి మద్దతుగా నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమల్లో విఫలమైందని కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం హామీ ఏమైందిని,జీవన్ రెడ్డి సుదీర్ఘ రాజకీయ కాలంలో నియోజకవర్గంలోని రాయికల్ మండలాన్ని పట్టించుకోలేదు ప్రధానంగా అగ్నిమాపక కేంద్రం, డిగ్రీ కళాశాల బస్టాండ్ వంటి సమస్యలు పరిష్కరించలేకపోయారని, భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు, దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం శక్తివంతంగా ఎదుగుతుందని ముఖ్యంగా యువత, నిరుపేద వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు ముద్ర యోజన, స్టార్టప్ డిజిటల్ ఇండియా, యువత ఉన్నతమైన చదువుల కోసం ప్రత్యేక పథకాలను చేపట్టిందని పేర్కొన్నారు, మే 13 నా జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బలపరిచిన మన నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ని కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షుడు అన్నవేని వేణు,అంగడి పరమేశ్వర్,గొడ్డండ్ల గోపాల్ గౌడ్, గొడ్డండ్ల రాజ శేఖర్ గౌడ్, ఆవుల రాజశేఖర్, ఆడెపు సురేష్, మేకల శ్రీనివాస్, బోగ హరికృష్ణ, ఆడెపు మధు, నల్లాల మల్లేష్,మారుపాక రమేష్, విజయ్, తంగెళ్ల గంగాధర్, చల్ల నారాయణ గౌడ్,కోమిరెల్లి మురళి, తోట సాగర్, గొడ్డండ్ల వనిత, తిరుమల సందీప్ గౌడ్, రాచాన్,నరేష్, ప్రవీణ్, నాగరాజు, మిట్టపల్లి రాజేందర్, నందు,జ్ఞానేశ్వర్, తిరుమల దిలీప్ గౌడ్,గొడ్డండ్ల శేఖర్ రవి గౌడ్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే సింగరేణి అభివృద్ధి

### -రాష్ట్ర కనీస వేతన బోర్డ్ చైర్మన్ గా జనక్ ప్రసాద్-
### -జనక్ ప్రసాద్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు-



మందమర్రి ఏప్రిల్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి కాంగ్రెస్ తోనే సింగరేణి, సింగరేణి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తెలిపారు. రాష్ట్ర కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ గా ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి, జెబిసిసిఐ వేజ్ బోర్డ్ సభ్యుడు బి జనక్ ప్రసాద్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఆయన సతీమణి జిల్లా జెడ్పి చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి తో కలిసి జనక్ ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మాట్లాడుతూ, దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ, ప్రజలకు సుభిక్ష పాలన అందిస్తున్నారని కొనియాడారు. సింగరేణి మరింత అభివృద్ధి పరిచేందుకు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పెద్దపల్లిలో వంశీ గెలుపు తధ్యమని, సింగరేణిలో కాంగ్రెస్ హయాంలోనే సింగరేణిలో మరల నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జనక్ ప్రసాద్ నేతృత్వంలోని ఐఎన్టీయూసీ నేతలు స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఐఎన్టీయూసీకి మారుపేరు జనక్ ప్రసాద్ అని, ఆయనను రాష్ట్ర కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ గా అవకాశం కల్పించడం హర్షనీయమని తెలిపారు. అనంతరం జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, గెలిచిన, ఓడిన కార్మికుల ప్రయోజనాలకు ఐఎన్టీయూసీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టియుసి ఎప్పుడు ముందుంటుందని, కార్మికుల ఎన్నో సమస్యలు పరిష్కరించే చరిత్ర ఐఎన్టీయూసీ కలదని గుర్తు చేశారు. సింగరేణి మనుగడకై నూతన బొగ్గు గనుల ఏర్పాటు అత్యవసరమని, దీంతో పాటు సింగరేణి మరింత లాభాల్లో నడుస్తూ, మరింత మందికి ఉపాధి కల్పించేందుకు సింగరేణి సంస్థ ఇతర పరిశ్రమల ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యత సైతం ఉందని తెలిపారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం తోపాటు సింగరేణి యాజమాన్యం దృష్టికి సైతం ఐఎన్టీయూసీ ఆద్వర్యంలో తీసుకు పోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తామని మరోమారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జాతీయ నాయకులు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, ఐఎన్టీయూసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం నరేష్, మంది తిరుమల రెడ్డి, పుల్లూరి లక్ష్మణ్, మిట్ట సూర్యనారాయణ, గుడ్ల రమేష్, పైడిమల్ల నర్సింగ్, చిర్రకుంట మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమురయ్య, నాయకులు గందె రామచందర్, నామని ముత్తయ్య, ఎండి పాషా, కాసర్ల శ్రీనివాస్, ఎండి ఇసాక్,రాయబారపు కిరణ్, పానుగంటి లక్ష్మణ్, ఎండి జావిద్, ,ముదారపు శేఖర్, ఎద్దు వెంకటాద్రి, మండ భాస్కర్, రాచర్ల రవి, బీరం శ్రీనివాస్, సతీష్ బాబు, పోలు సంపత్, భోగి వెంకటేశ్వర్లు, కలువల లక్ష్మణ్, చిప్పకుర్తి శశి లు పాల్గొన్నారు.

## ఉచిత చెస్ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి



మందమర్రి ఏప్రిల్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మే 6 నుండి నిర్వహించనున్న వేసవికాలం ఉచిత చదరంగం కోచింగ్ క్యాంప్ ను చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని చెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిరాజ్ ఉర్ రహమాన్, చీఫ్ పాట్రాన్ ఎస్ రవీందర్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ దామెర్ల సిద్దయ్య లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్ర చెస్ అసోసియేషన్ ఆదేశాల మేరకు జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ వారి సౌజన్యంతో జూనియర్, సబ్ జూనియర్, హై స్కూల్ లెవెల్ బాలబాలికలకు ఉచితంగా చదరంగం శిక్షణ కోచింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ లో టోర్నమెంట్ సమయంలో ప్రత్యర్థిని ఏ విధంగా ఓడించాలి, ఓపెనింగ్స్ ఎలా చేయాలి, చెస్ ఆడే సమయంలో తన క్లాక్ ను ఏ విధంగా, తక్కువ సమయంలో ఎక్కువ అడుగులు వేయించాలి తదితర వాటిపై పూర్తిగా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్ష సమయంలో ప్రతిరోజు చెస్ క్లాక్ పైన సుమారు 30 నిమిషాలు బ్లిడ్జ్ (రాపిడ్) చెస్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గ్రామీణ క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో ఆడే విధంగా తయారు చేయడమే శిక్షణ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు మార్చి 5 లోపు తమ ఎంట్రీలను నమోదు చేయాల్సిందిగా సూచించారు. మరిన్ని వివరాలకు లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల పిఈటి కుమార్ సెల్. 9948608598, చెస్ కోచ్ అంబాల కల్పన సెల్. 8978146456 లను సంప్రదించాలన్నారు.

## జనక్ ప్రసాదను సన్మానించిన పానుగంటి లక్ష్మణ్



మందమర్రి ఏప్రిల్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తన నివాసంలో మంగళవారం ఐఎన్టీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, జెబిసిసిఐ వేజ్ బోర్డు కమిటీ సభ్యుడు, రాష్ట్ర కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సింగరేణి ఏరియా రెస్క్యూ టీం తరపున కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి లక్ష్మణ్ జనక్ ప్రసాద్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.




## ఎస్ఎస్ సి 2024 ఫలితాలలో
## టి ఎస్ మోడల్ స్కూల్ ఇటిక్యాల విద్యార్థుల ప్రభంజనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 30 ఎస్ఎస్ సి - 2024 ఫలితాలలో టిఎస్ మోడల్ స్కూల్, రాయికల్ మండలం ఇటిక్యాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు. రేగటి సాయి రిషిత్ 10/10 జిపిఏ సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచారు. మరియు సిహెచ్.స్ఫూర్తి లి 9.8 %+ూా%లి మరియు పి. సాత్విక, ఏ.ఆదిత్య 9.7 %+ూా% లు సాధించినారు. మరియు 9.0 జిపిఏ మరియు ఆపై సాధించిన విద్యార్థులు 20 మంది విద్యార్థులు ఉన్నారు. మొత్తం 88 విద్యార్థులలో 82 విద్యార్థులు పాసయ్యారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ శ్రీధర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## పది ఫలితాలలో "ప్రగతి" సునామి

మంగళవారం రోజు వెలువడిన పదో తరగతి ఫలితాల్లో రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి విద్యార్థులు సునామీని సృష్టించారు. నలుగురు విద్యార్థులు 10/10 జిపిఏ సాధించి మండల స్థాయి ప్రథమ స్థానాన్ని పొందారు. 26 మంది విద్యార్థులు 9.0 జిపిఏకు పైగా సాధించి, మండల స్థాయి రికార్డును సృష్టించారు. ఇట్టి అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్, కరస్పాండెంట్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## మిర్యాలగూడ నియోజకవర్గంలో 363 మంది వృద్ధులు, ద్రవ్యాంగుల ఓట్లు

మిర్యాలగూడ, ఏప్రిల్ 30:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో 363 మంది 85సంవత్సరాల వృద్ధులు, దివ్యాంగుల హెూం పోలింగ్ కోసం 10 రూట్లలో పోలింగ్ అధికారులు వెళ్తారని మిర్యాలగూడ ఎఆర్ఓ, ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు, తహసీల్దార్ ఎన్. హరిబాబులు మంగళవారం విలేకరులకు తెలిపారు. సెక్టోరల్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్, పిఓ, ఎపిఓ, పీపీఓ, పోలీస్ సిబ్బందితో మే 4, 5న ఓటర్ల ఇంటికి చేరుకొని బ్యాలట్ బాక్స్ లో ఓటు వేయించుకుంటారని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సుమారు 2,695మంది ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సామాగ్రీ పంపిణి, స్వీకరణ కేంద్రం (డిఆర్సి) లో బాలట్ బాక్స్ ఏర్పాటు చేస్తున్నట్టు అదేవిధంగా పోలీస్ అధికారులు, సిబ్బందికి రెవిన్యూ డివిజన్ కార్యాలయం లో బాక్స్ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. మే ఒకటిన పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, ఏర్పాట్ల గురించి మండలాల పంచాయతీ కార్యదర్శులు, మునిసిపల్ సిబ్బందికి స్థానిక ఎఆర్సి గార్డెన్స్ లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.



## మేడే జయప్రదం చేయాలి
## సిఐటియూ రాష్ట్ర నాయకులు మల్లేష్

మిర్యాలగూడ, ఏప్రిల్ 30:-( వార్త మిర్రర్) ప్రపంచ కార్మికుల పండుగ అయిన మేడే ను ఘనంగా నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ కోరారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం బలమైన పోరాటాలు నిర్వహించారని ఆనాడు కార్మికులు ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. కార్మికులు హక్కులను కాల రాసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. కార్మిక చట్టాలను తూట్లు పొడిచి కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. కార్మికులకు కనీస ఉపాధి లేకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కార్మికుల హక్కులను సాధించుకునేందుకు భవిష్యత్తులో బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు కార్మిక రంగానికి సంక్షేమ పథకాలు వర్తింపజేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు మేడే ఉత్సవాలను ఘనంగా జరపాలన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, తిరుపతి రామ్మూర్తి, మతాంగి సోమయ్య, పాపారావు, పాషా పాల్గొన్నారు.



## సమాచారహక్కు చట్టం అనుసరించి రికార్డుల పరిశీలన
## నిధుల్లో భారీ అవకతవకలు.
## సమాచారం ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం
## అర్జీదారు తునికి నాగరాజు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 30రాయికల్ మండలం లోని కుమ్మరి పెల్లి గ్రామంలో తునికి నాగరాజ్ ఆధ్వర్యంలో మర్రి నరేష్, ఉడుత ఆనందం, బోడుగం సత్యనారాయణ, వొళ్ళలా నవీన్, తునికి శ్రీను, సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామపంచాయతీ రికార్డుల తనిఖి నిర్వహించడం జరిగింది. ఇట్టి తనిఖీలో భాగంగా వార్డు మెంబర్లు మూడుసార్లు గ్రామ సభకు, వార్డ్ మెంబర్ల మీటింగ్ల కు గ్రామ ఏజెండాకు హాజరు కానట్లయితే సంబంధిత అధికారులు వారిపైన చర్యలు తీసుకోవాలి. కానీ వారి పైన చర్యలు తీసుకున్నారో లేదో సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వలేకపోయారు. అలానే గ్రామంలో మొరం పోయుట, సానిటేషన్, ఎలక్ట్రిసిటీ బిల్లుల విషయంలో ఇతర కొన్ని పనులలో నిధుల అవకతవకలు జరిగినట్లు అనుమానం వ్యక్తం చేషారు. నాగరాజు బృందం అలానే గ్రామంలో కమ్యూనిటీ టాయిలెట్స్ కోసం 20 వేల రూపాయల చెక్కు వాడగా కమ్యూనిటీ టాయిలెట్స్ ఎక్కడ నిర్మించారో వివరణ కోరగా అలాంటివి ఏమీ నిర్మించబడలేదు. డబ్బులు రిటన్ మళ్ళీ గ్రామపంచాయతీలోకి వచ్చినాయో రాలేవో తెలియదని నామమాత్రపు సమాచారం ఇవ్వగా వీటన్నిటి పట్ల పూర్తి సమాచారం కొరకు మరొకసారి రికార్డుల తనిఖీ నిర్వహిస్తానని, నిధుల అవకతవకల గురించి పూర్తిస్థాయిలో పై అధికారుల ను సంప్రదిస్తానని తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సయ్యద్ సానియాకు పదికి పది పాయింట్లు



మిర్యాలగూడ, ఏప్రిల్ :-30 (వార్త మిర్రర్) సోమవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మిర్యాలగూడ పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ బకాల్ వాడ విద్యార్థులు 92% మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.అత్యున్నత ఫలితాలు సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి విద్యార్థులను అందుకు కృషి చేసిన ఉపాధ్యాయ వర్గానికి అభినందనలు తెలియజేశారు. ఇంగ్లీష్ మీడియం లోని దాదాపు నూట 116 మంది విద్యార్థుల్లో 106 మంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. తెలుగు మీడియంలో 18 గాను ఇద్దరు ఫెయిలయ్యారు. పాఠశాలలో ప్రథమంగా పట్టణానికి చెందిన ఎఫ్సీఐ కాలనీలో ఉండేటువంటి పేద కూలి బిడ్డ సయ్యద్ రఫీ , హలీమాల కూతురు సయ్యద్ సానియా 10/10 జీ పిఎతో స్థానంలో నిలిచింది. తర్వాత 9.8 9.7 ,9.5, 9.3,9.2 గ్రేడులలో సుమారు 20 మంది విద్యార్థిని విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించడం పాఠశాలకు గర్వకారణం. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్స్ నారాయణరెడ్డి, రాజు, శ్రీనివాసరావు,అనిల్ కుమార్, వెంకట్రెడ్డి, పద్మావతి ,నాగరాణి , పద్మజలు విద్యార్థులను అభినందించారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా పాలన





మందమర్రి ఏప్రిల్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర ప్రజల సంక్షేమం , రాష్ట్ర ప్రగతి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల పట్టణంలోని తన నివాసంలో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యాదవ సంఘం నేతలు, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి పార్టీ కండువాలు కాపీ, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 పైగా ఎంపి స్థానాలు గెలవబోతుందని తెలిపారు. అదే విధంగా పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుండి తన తనయుడు, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశికృష్ణ భారీ మెజార్టీతో విజయం సాధించడం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఎక్కడ ప్రచారం నిర్వహించిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, అదేవిధంగా ఆయా పార్టీల నాయకులు ఆ పార్టీల విధానాలు నచ్చక, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్లో చేరుతున్నారని తెలిపారు.దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం అని తెలిపారు. కేంద్రంలోని బిజెపి మోడీ పాలనలో పారిశ్రామిక రంగం పూర్తిగా దెబ్బతిన్ని, నిరుద్యోగం పెరిగిపోయిందని ఆరోపించారు. ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తాము చెప్పినట్టు వినని వారిని చాలామందిని అక్రమంగా అరెస్టు చేసిన సందర్భాలు చూస్తున్నామని, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని సైతం సైతం తొలగిస్తామని బిజెపి నేతలు బాహాటంగా చెబుతుంటే పరిస్థితి ఎక్కడికి వెళ్లిందో అర్థం చేసుకోవాలని కోరారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించాలన్న పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందాలన్న, దేశంలో నిరుద్యోగం నిర్మూలన జరగాలన్న కేవలం కాంగ్రెస్ పార్టీతోని సాధ్యమని స్పష్టం చేశారు. పార్టీలో చేరుతున్న వారందరికీ భవిష్యత్తులో సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. అనంతరం బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి చేస్తున్న కార్యక్రమాలకు దృష్టిలో పెట్టుకొని, అందరూ కాంగ్రెస్లో చేరుతున్నారని, యాదవ సంఘం ఆధ్వర్యంలో పార్లమెంట్ పరిధిలో గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డ వంశీకృష్ణ మూడు లక్షల పైగా మెజారిటీ గెలవడం ఖాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి సరోజ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా గొంతుకగా పని చేసేందుకే బిఆర్ఎస్ లో చేరిక

### -ఎంవి గుణ స్పష్టీకరణ -



మందమర్రి ఏప్రిల్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి వారి గొంతుకగా ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే బిఆర్ఎస్ లో చేరడం జరిగిందని ముత్యాల వెంకటేష్(ఎంవి గుణ) స్పష్టం చేశారు. మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజా గొంతుకగా ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ల సమక్షంలో బిఆర్ఎస్ లో చేరడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో 40వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నిరుద్యోగులను మోసం చేశాడని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధిని, సమస్యలను పట్టించుకోకుండా కేవలం తన కొడుకును ఎంపీగా రాజకీయ కార్పొరేటర్ గా నిలిపేందుకే ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నిరంతరం ఆలోచిస్తున్నాడని విమర్శించారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నియోజకవర్గ అభివృద్ధికి మూడు వేల కోట్ల రూపాయలు నిధులు తీసుకురావడం జరిగిందని, దానిని తాము నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ ఐదు నెలల కాలంలో ఎమ్మెల్యే వివేక్ నియోజకవర్గానికి తీసుకువచ్చిన నిధులు ఎన్నో తెలపాలని ప్రశ్నించాడు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను, ఆయన కుటుంబ సభ్యులను కుటుంబ పాలన విమర్శించి, ఆందోళన నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ లో వివేక్ కుటుంబం సాగిస్తుంది కుటుంబ పాలన కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కుటుంబానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు ఓటు వేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ నాయకుడు మద్ది శంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా గుణ లాంటి అనేకమంది యువకులు, మేధావులు, ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని, బిఆర్ఎస్ లో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని, మరల రాష్ట్రంలో, నియోజకవర్గంలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కనకం రవీందర్, పూసల ఓదెలు, వేల్పుల కిరణ్, ఇమ్రోజ్ లు పాల్గొన్నారు.

# అల్లిపూర్, భూపతి పూర్ కార్నర్ మీటింగ్ లోపాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 30 పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా రాయికల్ మండల అల్లిపూర్, భూపతి పూర్ గ్రామాలలో కార్నర్ మీటింగ్ లో పాల్గొనీ కాంగ్రెస్,బిజెపి నాయకుల అసత్య,మోసపూరిత హామీలు నమ్మి మోసపోవద్దని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజల్ని కోరిన బి అర్ ఎస్ పార్టీ నిజామాబాద్ ఎంపి అభ్యర్థి బాజీ రెడ్డి గోవర్ధన్ ,ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,ఎమ్మెల్సీ ఎల్ రమణ ,జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్,మాజీ మంత్రి రాజేశం గౌడ్ ,మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి .ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు కోల శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ మోర హను మాండ్లు ,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి ,వైస్ ఎంపీపీ మహేశ్వర రావు,ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్,ఉప అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,కో ఆప్షన్ సభ్యులు ముకీద్,మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ రాణి సాయికుమార్,మాజీ వైస్ చైర్మన్ బర్కం మల్లేష్,యూత్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్ లు, పాక్స్, ఏంచేస్తునావు ఏ ఎం సి లు,డైరెక్టర్ లు,ఉప సర్పంచ్ లు,గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రజా ప్రతినిదులు, నాయకులు ,రైతు బందు, సమితి, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -పట్టణ సీఐ శశిధర్ రెడ్డి -



మందమర్రిపట్టణంతో పాటు మండలంలోని గ్రామాల ప్రజలు వేసవి కాలంలో దొంగతనాలు జరగకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మందమర్రి సీఐ కె శశిధర్ రెడ్డి మంగళవారం ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం శ్రేయస్కారమని సూచించారు. అదేవిధంగా కొత్త వారి కదిలికలు ఉంటే, వెంటనే పోలీసులకు సమాచారం అందిం చాలన్నారు. సర్కిల్ పరిధిలో వేసవిలో చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలు అప్రమత్తం చేస్తున్నమని తెలిపారు. పగలు, రాత్రి వేళల్లో వీధుల్లో గస్తి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజల సైతం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు సెలవులు కావడంతో ప్రజలు వేసవికాలంలో తీర్థయాత్రలు, విహారయాత్రలకు వెళుంటారని దీనిని అదునుగా భావించి, దొంగలు చేతివటం ప్రదర్శిస్తారని, ఊర్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉంటూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సర్కిల్ పరిధిలో నేను సైతం కమ్యూనిటీ అనే కార్యక్రమం ద్వారా ప్రజలు, దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరాలు ద్వారా ఎన్నో సంచలనాత్మక కేసులు సాధించామన్నారు. రాత్రి సమయంలో ఆరు బయట పడుకోవడం శ్రేయస్కరం కాదని, వీలైనంతవరకు ఇంట్లోనే పడుకోవాలని, ఇంటి ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, పెంపుడు కుక్కలు పెంచుకోవడం ఉత్తమం అని సూచించారు. మేడపైన నిద్రించేవారు ఒంటిపై నగలు ధరించరాదన్నారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని సూచించారు. గ్రామాలకు వెళ్లేవారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక వ్యవస్థకు ఎవ్వరికి చెప్పకూడదని తెలిపారు. ఇంటి తాళం చెవిని ఇంటి పరిసర పెట్టకూడదని, అనుమానస్పద వ్యక్తులను ఇంట్లోకి రానివ్వకూడదని సూచించారు. అపరిచితుల వ్యక్తులకు ఇంటిని అద్దెకు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే ఆరా తీయడం, వారి ఫోన్ నెంబర్లు, వివరాలు సేకరించాలని సూచించారు. కాలనీ వాళ్ల కమిటీలు వేసుకొని, వాచ్ మెన్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.



## పార్లమెంట్ లో ప్రజల కోసం కొట్లాడే నాయకుడు రంజిత్ రెడ్డిని గెలిపించుకుందాం: మండల, మున్సిపల్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ప్రకాష్ గుప్త
## శంకర్‌పల్లి మండలం ఎల్వెర్తి, కొజ్జగూడెం గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

శంకర్‌పల్లి: ఏప్రిల్ 30: (వార్త మిర్రర్): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని శంకర్‌పల్లి మండల మరియు మున్సిపల్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ప్రకాష్ గుప్త పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా మంగళవారం మండల పరిధి ఎల్వెర్తి, కొజ్జగూడెం గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలవుతాయన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే రంజిత్ రెడ్డిని గెలిపించుకుంటే శంకర్‌పల్లి ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. పార్లమెంట్ లో ప్రజల కోసం కొట్లాడే నాయకుడు రంజిత్ రెడ్డి అని, ఆయన గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిల పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు శివ యాదవ్, మండల వైస్ ప్రెసిడెంట్ నసీరుద్దీన్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, మండల మైనార్టీ ప్రెసిడెంట్ మహబూబ్ హుస్సేన్, నాయకులు షేరి అనంత్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీధర్, శ్రీధర్ గౌడ్, కృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, శంకర్, శ్రీశైలం, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ ముదిరాజ్ సమ్మిరెడ్డి, చెన్నారెడ్డి, మోహన్ రెడ్డి, రామచందర్, మల్లికార్జున్, రఘునందన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగమణి, ప్రత్యూష, పుష్పమ్మ, సుశీల, అమృత ఉన్నారు.




## ఎస్ ఎస్ సి( SSC)2024
## ఫలితాలలో మరోసారి విజయదుందుభి మోగించిన కృష్ణవేణి హై స్కూల్

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 30చౌటుప్పల్ పురపాలక పరిధిలోని కృష్ణవేణి హై స్కూల్ %ూాజ% 2024 ఫలితాలలో మరోసారి విజయదుందుభి మోగించింది మంగళవారం 10వ తరగతి ఫలితాలు వెలుబడడంతో కృష్ణవేణి హై స్కూల్ కు చెందిన %ూాజ% - 2024 ఫలితాలలో ఇద్దరు వనం తన్విజ , ఎల్లమోనీ ఆమత్ర లు 10/10 జి పి ఎ సాధించారు,యం. అనూష,ఎ.భవ్య శ్రీ , టీ.లాస్య శ్రీ కె.చందన,9.8 జిపిఏ సాధించగా 96 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించిన ఏకైక పాఠశాల గా కృష్ణవేణి హై స్కూల్ నిలవడంతో ఈ సందర్భంగా విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను పాఠశాల డైరెక్టర్ గుత్తా కవిత గోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు లో మరెన్నో విజయాలను ఈ విద్యార్థులు సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ చందన,వైస్ ప్రిన్సిపాల్ వి,రమేష్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ పరీక్షల్లో ప్రతిభ చాటిన
## శంకర్ పల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు



శంకర్ పల్లి: ఏప్రిల్ 30.(వార్త మిర్రర్)2023-24 సంవత్సరానికి గాను జరిగిన పదవ తరగతి పరీక్షల్లో రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు మంచి ప్రతిభను చాటారు. పాఠశాలలో మొత్తం 102 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా అందులో 96 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. మండల పరిధిలో అత్యధిక ఫలితాలు సాధించిన మూడో పాఠశాలగా నిలిచి 96% ఉత్తీర్ణత సాధించింది. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి తెలంగాణ ఆదర్శ పాఠశాల శంకర్ పల్లికి చెందిన విద్యార్థిని కె. మధుప్రియ 9.7/10 సాధించి మండలంలోని టాపర్గా నిలిచింది. కాగా జి. మౌనిక9.3/10, జి. మహేష్9.3/10, ఎన్. హరిణి9.3/10, టి. సుప్రియ9.3/10, సాయి శ్లోక9.2/10, జి. రుచిత9.2/10, జి. వంశీ9.2/10, ఎస్, పల్లవి9.0/10, హిమబిందు9.0/10, మన్మిత9.0/10, సీమ ముస్కాన్9.0/10 తదితరులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కాగా 8 జిపిఏ సాధించిన విద్యార్థులు 27, 7 జిపిఏ సాధించిన విద్యార్థులు 39, 6 జిపిఏ సాధించిన విద్యార్థులు 14, 5 జిపిఏ సాధించిన విద్యార్థులు3. మండలంలోని అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థులుగా ఆదర్శ పాఠశాల ఉత్తమ ప్రతిభ కనబరచడంతో మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జి. మహేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.






## ఓయూ విద్యార్థులకు అండగా నిలబడిన సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు....
## ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహా

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 30.... ఓయూ విద్యార్థులకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు ధన్యవాదాలని రీసెర్చ్ స్కాలర్ కాంగ్రెస్ నాయకులు వలిగొండ నరసింహ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మాట్లాడుతూ కెసిఆర్ కు దమ్ముంటే ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చి విద్యార్థులతో చర్చించాని డిమాండ్ చేశారు.ఉస్మానియా యూనివర్సిటీలో కుట్రపూరితంగా నీటి కొరత విద్యుత్ సమస్యలు ఉన్నవని చెప్పిన ఓయూ అధికారుల నిర్ణయంతో ఆందోళనకు గురైన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులకు అండగా నిలబడడం కోసం తక్షణమే స్పందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ప్రత్యేకంగా తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. యూనివర్సిటీలో చదివిన విద్యార్థిగా అట్టడుగు వర్గాల సమస్యలు బాధలు కష్టాలు కన్నీళ్లు తెలిసిన బట్టి విక్రమార్క బిజీ షెడ్యూల్ లో ఉన్న ప్రత్యేకంగా చొరవ తీసుకొని యూనివర్సిటీలో విద్యార్థులకు అభయమిచ్చేలా హాస్టల్లో కొనసాగుతావని నిర్భయంగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభయమిచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 10/10
## మార్కులతో సత్తా చాటిన ఆలేటి అరవింద్ తేజ సాగర్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి రాజన్న బౌలి అలియాబాద్ హైదరాబాద్ శ్రీ సాయి గ్రూప్ ఆఫ్ స్కూల్ విద్యార్థి ఆలేటి అరవింద్ తేజ సాగర్, పదవ తరగతి ఫలితాల్లో 10/10 మార్కులు సాధించారు, విద్యార్థి ఆలేటి అరవింద్ తేజ సాగర్ ని తండ్రి నాంపల్లి కోర్టు పి పి అడ్వకేట్ ఆలేటి యాదగిరి సాగర్, అభినందించారు, కాలనీ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు,

# పేద ప్రజలకు అండగా మోడీ ప్రభుత్వం

### -కేంద్ర పథకాలకు ఆకర్షితులై బిజెపిలో భారీ చేరికలు
### -పెద్దపల్లి పార్లమెంట్లో కాంగ్రెస్ కుటుంబ పాలన
### -బిజెపిని గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యం







మందమర్రి ఏప్రిల్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై మంగళవారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం నర్వ మాజీ సర్పంచ్ దూటా రాజ్ కుమార్ అధ్యక్షతన సుమారు 1500 మందితో దుబ్బపల్లి గ్రామ ఫంక్షన్ హాల్ లో బిజెపి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై 800 నుండి 1000 మంది కార్యకర్తలు బిజెపి పార్టీ లో భారీ చేరికలు జరిగాయి. ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పెద్దపల్లి పార్లమెంటు బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ పాల్గొని ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్నారని అన్నారు. పేద ప్రజల వైద్యం కోసం 5 లక్షల రూపాయల ఆయుష్మాన్ భారత్, రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి, ఉచిత కరోనా టీకాలు ఉచిత రేషన్ బియ్యం అందించి పేద ప్రజలకు మోదీ అండగా నిలిచారు అని అన్నారు. అదే విధంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపారని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ లో వేల కోట్ల రూపాయలతో జాతీయ రహదారులు, 6300 కోట్ల తో రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరించి వందల మందికి ఉపాధి కల్పించారని అన్నారు. ఇక్కడ కాంగ్రెస్ గెలిస్తే ప్రతిపక్షంలో ఉండి జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేయడం తప్ప వారితో ప్రయోజనం లేదని అన్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కుటుంబ పాలనకు బుద్ధి చెప్పి బీజేపీ పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం గోమాస శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ గ్యారెంటీ పథకాలు అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన 6 గ్యారెంటీలో మహిళలకు 2500 రూపాయలు, ఉచిత ఇండ్లు, నిరుద్యోగ భృతి, 2 లక్షల రూపాయలు రుణ మాఫీ, 15 వేల రూపాయల రైతు భరోసా, రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఎక్కడ అని ప్రశ్నించారు. అదే విధంగా పెద్దపల్లి పార్లమెంట్ లో వేరే దళితులే లేనట్టుగా కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఒకే కుటుంబంలో ఇద్దరికీ ఎమ్మెల్యే సీట్లు ఇప్పుడు అదే కుటుంబానికి ఎంపీ సీటు ఇచ్చి మిగితా దళితులను అవమానించిన కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కుటుంబ పార్టీ అని కుటుంబ పాలనకు బీజేపీ పూర్తిగా వ్యతిరేకం అని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థి గెలిస్తే మరింత సాధ్యం అని కేంద్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వం అని మరొక సారి మోదీ ప్రధాన మంత్రి అవడం ఖాయం అని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థి గెలిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో మరింత అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం అశోక్, ఆరుముల్ల పోషం, సుందిళ్ల మల్లేష్, చెన్నూరు సమ్మయ్య, డాక్టర్ రఘునందన్, పోట్టాల నాగరాజు, రామగిరి శ్రీపతి, మేడి రాజశేఖర్, సంతోష్,మొగిలి, చంద్రమౌళి, కుమారస్వామి,తిరుపతి గౌడ్ లు పాల్గొన్నారు.

## కెసిఆర్ నీకు దమ్ముంటే ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చి మాట్లాడు ... డాక్టర్ లోకేష్ యాదవ్




సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 30.... ఓయూపై మాజీ సీఎం కేసీఆర్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఓయూలో విద్యార్థి నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకేష్ యాదవ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి ఒక్కరోజు కూడా ఓయూ గురించి మాట్లాడని, ఎటువంటి అభివృద్ధి చేయని కెసిఆర్ ముసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు.తెలంగాణలో విద్యా వ్యవస్థను కేసీఆర్ పట్టించుకోలేదన్నారు.కనీసం ఫీజు రియంబర్స్మెంట్ కూడా ఇవ్వకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఇబ్బంది పెట్టింది సీఎం కేసీఆర్ అన్నారు.7 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది కేసీఆర్ అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి సర్వశక్తుల కృషి చేస్తున్నారు అన్నారు.ఎంతో బిజీ షెడ్యూల్లో ఎన్నికల ప్రచారంలో ఉన్నా కానీ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు పట్ల ప్రేమతో... సంకల్పంతో స్పందించి విద్యుత్ శాఖ వారితో, జలమండలి వారితో, యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి విద్యార్థుల పక్షాన నిలబడి మీకు మేము అండగా ఉంటాము అధైర్య పడుద్దని చెప్పి హాస్టల్స్ బంద్ చేయము ఆహార, నీటి, కరెంటు సమస్యలు రాకుండా ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు అండగా ఉంటామని తెలియపరచిన భట్టి కి ఓయూ విద్యార్థుల పక్షాన డాక్టర్ లోకేష్ యాదవ్ ధన్యవాదాలు తెలియజేశారు.



## సొంత గూటికి చేరిన సంగి సదానందం
## వివేక్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

మందమర్రి ఏప్రిల్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణానికి చెందిన బీఆరెస్ నాయకులు సంగి సదానందం బిఆర్ఎస్ కు రాజీనామా చేసి మంగళవారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఎన్ ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్,కాంగ్రెస్ నాయకునిగా పని చేసిన ఆయన తిరిగి కాంగ్రెస్ లో చేరడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తు సదానందం చేరికతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,కాంగ్రెస్ నాయకులు గుడ్ల రమేష్,పైడిమల్ల నర్సింగ్, చిర్రకుంట మాజి సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య,మంద తిరుమల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ పరీక్షలో ప్రతిభ చాటిన
## శ్రీ వివేకానంద హై స్కూల్ విద్యార్థిని కంది హర్షిత



శంకర్పల్లి: ఏప్రిల్ 30: (వార్త మిర్రర్): 2023 - 24 సంవత్సరానికి గాను జరిగిన పదవ తరగతి పరీక్షల్లో రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి పట్టణ పరిధిలోని శ్రీ వివేకానంద హై స్కూల్ విద్యార్థిని కంది హర్షిత ప్రతిభను చాటింది. జిపిఏ 9.8 సాధించడంతో విద్యార్థిని హర్షితను ఉపా ధ్యా యులు శుభా కాంక్షలు తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరచడంతో పాఠశాల కర స్పాండెంట్ హనుమంత్ రెడ్డి విద్యార్థిని అభినందించి ఆమె తల్లిదండ్రులు నాగరాజు గౌడ్, మేనమామ జొన్నాడ జగన్ గౌడ్ లను ప్రశంసించారు.



## ప్రచారంలో పాల్గొన్న కాట వెంకటేశం

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం పలు గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారంలో దూసుకుపోతునారు పెద్ద కాపార్తి ,బొంగుని చెరువు గ్రామంలో పార్లమెంట్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారంలోభువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చమల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా వెలిమినేడు గ్రామంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ కాట వెంకటేశం సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘు మా రెడ్డి, బొంతల అంజిరెడ్డి, దేశబోయిన మల్లమ్మ, చీమల వీరేశం, అంతటి నరసింహ గ్రామ శాఖ అధ్యక్షులు సురుకంటి సత్తిరెడ్డి, గోలి గణేష పద్మా రెడ్డి ,సురేష్ ,శ్రీశైలం, కాట%శీ% సత్తి దేశపోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం 10వ వార్డు కార్యదర్శిగా కలకుంట్ల శివ కుమార్




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్30చౌటుప్పల్ పురపాలక పది సిపిఎం 10 వ వార్డు కార్యదర్శిగా కలకుంట్ల శివకుమార్ నుపార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ. .భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి భువనగిరి నియోజకవర్గ ప్రజలను కాలుష్యం బారి నుండి కాపాడాలని పంటలు, ఆహార ధాన్యాలు, తాగునీరు కలుషితం కాకుండా చూడాలని భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్రలు చేసి పోరాటాలు చేసి ప్రజా సమస్యలపై గలమెత్తిన వ్యక్తి ఎండి జహంగీర్ అని అన్నారు. ఈసారి ఎన్నికల్లో అవకాశవాద కాంగ్రెస్ ను మతోన్మాద బిజెపిని ఏర్పాటు వాద బీఆర్ఎస్ ని ఓడించాలని ఒక్కసారి సిపిఎం పార్టీకి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు.



## కవులు, రచయితలపై
## మతోన్మాదుల ఎబివిపి, బిజెపి దాడిని ఖండించండి
## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్

మిర్యాలగూడ, ఏప్రిల్ 30:-( వార్త మిర్రర్) వరంగల్ కాకతీయ యూనివర్సిటీ లో లౌకిక విలువలు- సాహిత్యం అనే అంశంపై సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్న కవులపై ఎబివిపి మతోన్మాద ఆరాచకశక్తులు దాడి చేయడాన్ని డివైఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటి తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా అధ్యక్షుడు ఎం. రవినాయక్ అన్నారు. దాడి చేసిన మతోన్మాద ఎబివిపి, బిజెపి ఆరాచకశక్తులను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాల మేరకు, భావ ప్రకటనా స్వేచ్ఛలో భాగంగా, అభిప్రాయాలను పంచు కోవడం, వెల్లడించడంలో భాగంగా, రోజు రోజుకు పతన మవుతున్న రాజ్యాంగ లౌకిక విలువలను కాపాడుకోవాలన్నారు. కవులు, రచయితలు, మేధావులు సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరమ్ గా ఏర్పడి సామాజిక బాధ్యతతో కార్యక్రమాలు చేస్తున్న క్రమంలోనే సోమవారం కాకతీయ యూనివర్సిటీ లో జరుగుతున్న లౌకిక విలువలు - సాహిత్యం అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సులోకి ఎబివిపి, బిజెపి, సంఘ పరివార్ శక్తులు అక్రమంగా జొరబడి, పరుష పదజాలంతో దూషిస్తూ, పోలీసుల సాక్షిగానే ఫ్లెక్సీలు చింపి వేస్తూ, కుర్చీలు చిందరవందర చేస్తూ నానా భీభత్సం సృష్టించి దాడి చేశారన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రగతిశీల, అభ్యుదయ మేధావులని కూడా చూడకుండా వారిని ఇష్టం వచ్చిన రీతిలో దూషించడమే కాకుండా దాడి దారుణమన్నారు. సమావేశం ముగిసి హాలు బయటకు వచ్చిన తర్వాత కూడా పోలీసుల సాక్షిగానే డాక్టర్ పసునూరి రవీందర్, నరేష్ కుమార్ సూఫీ, మెర్సీమార్గరెట్, ప్రొఫెసర్ క్యాతాయిని, భూపతి వెంకటేశ్వర్లు ఇతరులపై దాడి చేషారన్నారు. చర్యలన్నీ మనువాద భావజాలంతో కూడిన, మతోన్మాద, ఫాసిస్టు దాడులుగానే భావిస్తున్నామన్నారు. చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, దాడి చేసిన మతోన్మాదులపై చట్టపరంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట డివైఎఫ్ఐ నాయకులు పతాని శ్రీను, బాబు,నాగేందర్, వినోద్, పల్లా బిక్షం, వదుద్, శ్రీను, ఆశీర్వాదం, నాగేశ్వరావు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ తోనే ఈదేశ అభివృద్ధి సాధ్యం

**- మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గారిని భారీ మెజార్టీ తో గెలిపించాలి**

**- మోడీ దేవుళ్ళను గుళ్లను నమ్ముకుంటే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్ముకుంది**

**- బిఆర్ఎస్,బిజెపి ల నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిక వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**



ములుగు, ఏప్రిల్ 30, వార్త మిర్రర్, మంగళవారం రోజు ములుగు జిల్లా కేంద్రములో ములుగు మండలం బరిగలోనిపల్లి గ్రామానికి చెందిన బిజెపిబిఆర్ఎస్ పార్టీలకు చెందిన కాయిత మొగిలి,కాయిత రాజురానబోయిన నారాయణ స్వామి,మాజీ ఉప సర్పంచులుకాయిత రాజయ్య,వైనాల రమేష్,పులి భద్రయ్య చిలుక సురేష్ లతో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరిక వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు పేదల కోసం పొట్లాడే రాహుల్ గాంధీ బడ వ్యాపారులకు ప్రజా ధనాన్ని దోచిపెట్టే నరేంద్ర మోడీ కి మధ్య జరుగుతున్న ఎన్నికలు లక్షల కోట్ల రూపాయలు పేదల దగ్గర పన్నుల పేరుతో వసూలు చేసి కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసిన మోడీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని రాహుల్ గాంధీకావాలనుకుంటే యూపీఏ %ఖూూ% పదేళ్ల కాలంలోనే ప్రధానమంత్రి అయ్యేవారని, కానీ ఏనాడూ ఆయన పదవిని ప్రేమించలేదని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలను ప్రేమించడం, ప్రజలందరిని కలిపి ఉంచడమే ఆయన లక్ష్యమన్నారు కావున ప్రజలు ప్రజాస్వామిక వాదులు యువకులు విద్యార్థులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కి ఓటు వేసి రాహుల్ గాంధీ కి తోడుగా పార్లమెంట్ కు పంపాలి అని సీతక్క అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పరిపాలన వైపు అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-ములుగు జిల్లా అభివృద్ధి లో వెనక్కి పోయేది లేదు**

**-ములుగు జిల్లాని తరలించడం పూర్తి దుష్ప్రచారం...**

**-పోరాటాల ద్వారా సాధించుకున్న ములుగు జిల్లా ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం**

**-రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రతి సంక్షేమ ఫలాలు అభివృద్ధి కార్యక్రమాలుజరుగుతాయి.**

రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్కములుగు, ఏప్రిల్ 30, వార్త మిర్రర్, మంగళవారం.అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ ఫలాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని లిరాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క గారు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో రైతుల రుణమాఫీ, రైతులకు వ్యవసాయ ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు,విద్యార్థులకు ఫీజు రియింబర్స్,వైద్య విధానంలో ఉన్నత ఫలాలను అందించిన ప్రభుత్వమని అన్నారు.రానున్న ఎన్నికల్లో ఓడిపోతామని బిజెపి పార్టీ ఇప్పటికే ఓడిపోయి ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారాలు చేస్తున్నాయని వారు మండిపడ్డారు. ఈరోజు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో నాడు ఎన్నికలు ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజలకు వారధిగా నిలుస్తున్నామని వారు తెలిపారు.ములుగు జిల్లా తరలింపు పై... ములుగు జిల్లా సాధన కోసం ఆరోజు సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై ములుగు జిల్లా ఏర్పాటు కోసం పోరాటాలు చేసి సాధించుకున్నాం అని ఈ జిల్లా పోతుంది అని ప్రతి పక్షాలు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు అని ప్రజలు వాళ్ళు చెప్పే మాటలను నమ్మద్దు అని గత ప్రభుత్వం ములుగు జిల్లా జీవో జారీ చేసినప్పటికీ నూతన ప్రభుత్వంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ములుగు జిల్లాకు కావలసిన విధులను నిధులను కేటాయిస్తూ నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలం లో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందాం అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ములుగు జిల్లాను తరలిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు దుశప్రచారం చేస్తున్నారు నాడు జిల్లా సాధన కోసం పోరాడిన క్రమంలో స్థానిక శాసన సభ్యురాలుగా గతం నుంచి కూడా జిల్లా ఏర్పాటుకు ఎనలేని కృషి పోరాటాలు చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ఏ రోజు కూడా ములుగు జిల్లాను తరలించే ఆలోచన చెయ్యలేదని వెనుకబడిన జిల్లా గా ఉన్న ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మరియు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందు వెళ్తాం. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు నాయకులు తమ వైఖరిని మార్చుకొని అభివృద్ధిలో మాతో కలిసి రావాలని పిలుపునిచ్చారు అన్నారుప్రజల ఆకాంక్ష మేరకు మల్లంపల్లి మండలం కోసం గెజిట్ రాగానే మండలంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ములుగు జిల్లా ఏర్పాటు పోరాటంలో నాడు రేవంత్ రెడ్డి గారు మద్దతుగా తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేవలం రెండు రోజుల ముందు తమ యొక్క స్వలాభం కోసం ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ మరియు మల్లంపల్లి మండలం గా ప్రకటించినప్పటికీ ఏటువంటి జీవో గాని గెజిట్ గాని లేకుండా కేవలం సభలకే పరిమితం చేసిన గత ప్రభుత్వం. రానున్న రోజుల్లో ప్రజల సౌకర్యార్థం ములుగు జిల్లా అభివృద్ధి నూతన రెవెన్యూ డివిజన్ గా ఏటూరు నాగారం నూతన మండలంలో మల్లంపల్లిని ఏర్పాటు చేసి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఈ బాధ్యతలో ప్రభుత్వం కూడా కీలకపాత్ర పోషిస్తుంది అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి లాళ్లలోనే పార్లమెంటు ఎన్నికలు రావడం తద్వారా ఎన్నికల నియమావళికి ప్రభుత్వం లోబడి ఉండడం చేత పలు కీలక అంశాలపై ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నామని ఎన్నికల సమరం పూర్తి అయిన మరుక్షణమే ములుగు జిల్లాకు సంబంధించిన అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతంగం ఎవరు కూడా ఆ పువ్వులకు కానీ అనుమానాలకు గాని తాగు ఇవ్వకుండా నిష్పష్టంగా ఉండాలని వారు కోరారు రానున్న రోజుల్లో నాటి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఇప్పటికే రైతుబంధు దఫాలుగా వేస్తున్న క్రమంలో ప్రతిపక్ష పార్టీలు అవాకులు సేవాకుల కురిపిస్తున్నారు రానున్న ఆగస్టు నెలలో రైతు రుణమాఫీ చేసి రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని నిరూపిస్తామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ కాబట్టి మరోసారి రైతులకు రుణమాఫీ కావాలి అంటే రైతులకు రుణాలు మళ్లీ తీసుకోని ఇవ్వాలి అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతో సాధ్యమేనని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర రైతాంగం ప్రజానికం మాకు పట్టం కట్టారని వారు మరొకసారి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

**పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారుఅదనపు ఎస్పీ వినోద్ కుమార్**



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 30: విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందిన పీసీ ఆర్ ఎస్.ఐ వి రమేష్ న శాలువా పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన అదనపు ఎస్పీ ఈరోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన అదనపు ఎస్పీఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు సుమారు 41 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎస్.ఐ రమేష్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారుఈ కార్యక్రమంలో ఆర్ఐ జానీమియ ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖన్ ఆర్ఎస్ఐ లు కృష్ణ వినోద్ రెడ్డి మరియు పీసీ ఆర్ సిబ్బంది పాల్గొన్నారు



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి ఏప్రిల్30: జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కల్వకోట గ్రామంలో మంగళవారం రోజున గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ కల్వకోటలో పూర్వ విద్యార్థులు 2006 - 2007 సంవత్సరం బ్యాచ్ గల10 తరగతి విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం చేసుకున్నారు.ఈ సందర్భంగా వీరందరూ చాలా రోజులకు కలుసుకున్నందుకు మాకు సంతోషంగా ఉందని,మధురమైనది స్నేహ బంధం మరపురానిది స్నేహ బంధమ్ సృష్టి లో అన్నింటినీ మించి అందరిని అలరించే బంధం స్నేహ బంధంమనుషులు వీడి దశబ్దం గడిచింది మనుసులు అప్పుడప్పుడు కలుసుకున్న కానీ మనుషులు కలవాలని కలపాలని కోరిన వేదిక ఆత్మీయ సమ్మేళన వేదిక స్నేహితుల కొలువు ఈ వేదిక ఎన్నో గ్యాపకాలు ఎనేన్నో సంతోషాలు ఎన్నెన్నో సరదాలుచేసిన చిలిపి పనులు కలబడిన కలహాలు వాదనలు తాగదాలు స్నేహం లో శారా మాములే కలిసిన హృదయాలతో ఆత్మీయ కలయికలు కలకాలం మరిచిపోని ఎన్నెన్నో తీపి గుర్తులు ఎద నిండా పరవాలని ఆప్యాయత లు పంచాలని అభిమానాలు చటాలని ఏర్పారుచుకున్న అభినివేషమే నేటి ఈ సమావేశం.ఈ దశబ్దం లో ఎవరెవరి జీవితాలలో ఎన్నెన్నో మలుపులు ఎన్నెన్నో సంఘటనలు అవి సంతోషాలైన ఆనందలైన ఆపదలైన విషాదలైన అన్ని మరిచి అన్ని విడిచి ఆనందం తో అందరిని కలిసి మనుసు విప్పి మాట్లాడుకొని ఏదనిండా సంతోషాలు సంపూర్ణంగా నింపుకొని నవ్వుతూ తుళ్లుతు కేరింతాలతో గడుపుతు ఎవ్వరు ఏ స్థితి లో ఉన్న ఎవ్వరు ఏ గమ్యం చేరిన కలిమి లో నైనా లేమిలోనైనా కలకాలం కలిసుందామని ఒకరినొకరు చెప్పుకునేరోజు ఈ రోజు అని వీరందరూ చాలా రోజు లకు కలుసుకున్నందుకు సంతోషపడ్డారు.



## బాధిత కుటుంబానికి రూ.10000/- వేల ఆర్థిక సహాయం అంధజేత

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఏప్రిల్ 30గొప్ప మనసు చాటుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు .బాధిత కుటుంబానికి రూ.10000/- వేల రూపాయలను పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ఆర్థిక సహాయం అందజేసి తన గొప్ప మనసును చాటుకున్నారు.యాచారం మండలం,మాల్ గ్రామానికి చెందిన దేరంగుల బస్మయ్య కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఇటీవల మరణించారు.మిత్రుల ద్వారా ఆ విషయాన్ని తెలుసుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు మంగళవారం రోజు మాల్ గ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు.అన్ని విధాలుగా తమ కుటుంబాన్ని ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు.దీంతో బస్మయ్య కుటుంబ సభ్యులు పగడాల ముత్తుకి ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజలందరికీ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా ముత్తు పునరుద్ఘాటించారు.ఈ యొక్క కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు మొగిలి కిషన్,హర్షవర్ధన్ రెడ్డి,పల్లపు విజయ్,దేరంగుల రాజేష్,హనుమంతుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రికి బహుమతిగా ఇవ్వాలి

**చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తూర్పునూరి రమేష్ గౌడ్**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 30 భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయంమని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తూర్పునూరి రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం ఒక ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని భువనగిరి ఇన్చార్జి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించుకొని అభివృద్ధి కోసం బాటలు వేసుకుందాం అన్నారు. పదేళ్లు అధికారం లో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం తెలంగాణకు చేసింది ఏమీ లేదని రాష్ట్రంలోని దోపిడీ చేస్తున్న కెసిఆర్ ఏమీ చేయలేకపోయారని విమర్శించారు. బిజెపి కులం మతం పేరుతో ఓట్లు ఆడుతున్నారని మళ్లీ వాళ్లకు ఓట్లు వేసే రాజ్యాంగాన్ని ఖునీ చేయడమేనని అన్నారు. దేశంలో సంక్షేమ పాలన కొనసాగాలన్న ఇందిరమ్మ రావాలన్న అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. గత సార్వ తీత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయప్రథంలో నడిపించిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎంపీ ఎన్నికల్లో సైనికులుగా పనిచేసి చామల కిరణ్ కుమార్ రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు..

## రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభా కాంక్షలు

**- ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశకు గురికాకుండా మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించాలి**

**- రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**



ములుగు, ఏప్రిల్ 30, వార్త మిర్రర్, మంగళవారం రోజు వెలువడిన పదవతరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభా కాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు నిరాశకు గురికాకుండా తిరిగి మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించాలి అని మీరు చదువే చదువు సమాజానికి సమాజ అభివృద్ధికి ఉపయోగపడేలా చదవాలని మంత్రి సూచించారు ఉన్నతమైన చదువులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని దేశ భవిష్యత్ ఈనాటి విద్యార్థిని విద్యార్థులపై ఆధారపడి ఉందని మీ తల్లీ తండ్రులు మీపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి వర్యులు సీతక్క సూచించారు

## పది ఫలితాల్లో బీసీ గురుకుల విద్యార్థుల ప్రభంజనం



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో లక్ష్మీపూర్ లోని మహాత్మా జ్యోతిబాపులే బిసి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని గత సంవత్సర ఫలితాకంటే మెరుగైన ఫలితమని ఆ పాఠశాల ప్రిన్సిపల్ మమత పేర్కొన్నారు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు తమ పాఠశాల నుంచి 71 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరుకాగా ఇందులో సీహెచ్ మోక్షిత ఏ సహస్ర లు 10 జిపిఏ సాధించగా నలుగురు 9 8 ముగ్గురు 97 ఆరుగురు 9 5 9 3 సాధించారని ఐదుగురు 9 జిపిఏ సాధించడం జరిగిందని ప్రిన్సిపల్ మమత పేర్కొన్నారు. పాఠశాల నుంచి పది పరీక్షలకు హాజరైన మిగతా 45 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారని మొత్తంగా హాజరైన 71 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులై వందశాతం రిజల్ట్ రావడం శుభపరిణామమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. గత ఏడాది కంటే ఈ సారి ఉత్తీర్ణత వందశాతానికి చేరిందని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మమత విద్యార్థినులను అభినందించారు

## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు 96 శాతం ఉత్తమ ఫలితాలు ఎంఈఓ బాలాజీ నాయక్



మిర్యాలగూడ, ఏప్రిల్ 30:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండల, పట్టణ పరిధిలోని 24 ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 1,234 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షలకు హాజరు కాగా 1,187 ఉత్తీర్ణులయ్యారని మండల విద్యాధికారి బాలాజీ నాయక్ తెలిపారు. 96 శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. అదేవిధంగా 15 మంది విద్యార్థిని, విద్యార్థులు 10/10 జిపిఎ సాధించి ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. బాలుర కంటే బాలికలదిపై చేయని తెలిపారు. అదేవిధంగా 30 ప్రైవేట్ ఉన్నత పాఠశాలల సుమారు 1,436మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 1,425 మంది 99శాతం ఉత్తిర్ణులయ్యారని తెలిపారు. 18 పాఠశాలలకు చెందిన ఒకొక్క విద్యార్థి 10/10 జిపిఎ సాధించారని తెలిపారు. ఆలగడప జడ్పి హెచ్ఎస్ విద్యార్థిని మానస 10జిపిఎ, మిర్యాలగూడ పట్టణ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఇ. అక్షర, జడ్పి హెచ్ఎస్ బకాల్వడ విద్యార్థిని ఎస్కె సానియా 10జిపిఎ సాధించారు.




## ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి మన్సూర్ అలిగారు మరణించినారు

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం కూరెళ్ళ గ్రామం లో సుదీర్ఘ కాలం పాటు ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ గా సేవలందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునికి కాంగ్రెస్ జెండాను కప్పి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, వైస్ ఎంపీపీ పద్మపాపయ్య , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దసాని సిద్దులు, గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన సత్యనారాయణ, ఎండి మూలాన, ఇరుకుల శ్రీను, శంకర్ రెడ్డి ,శంకరయ్య, ఉప్పలయ్య ,లింగమయ్య తదితరులు పాల్గొన్నారు,

# ములుగు జిల్లా ఎక్కడికి పోదు

## జిల్లా అభివృద్ధి లో వెనక్కి పోయేది లేదు

## ములుగు జిల్లాని తరలించడం పూర్తి దుష్ప్రచారం...- .....పోరాటాల ద్వారా సాధించుకున్న ములుగు జిల్లా ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం ..సీతక్క



ములుగు, ఏప్రిల్ 30, వార్త మిర్రర్, ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న ములుగు జిల్లాను ఎక్కడికి పోనిచ్చేది లేదని ములుగు జిల్లా తరలిపోతుందంటూ విపక్షాలు చేస్తున్న ప్రచారం అది దుష్ప్రచారం అని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ములుగు జిల్లా సాధన కోసం ఆరోజు సబ్బండ వర్గాల ప్రజలు.... స్థానిక జర్నలిస్టులు... ఏకమై ములుగు జిల్లా ఏర్పాటు కోసం పోరాటాలు చేసి సాధించుకున్నాం అని ఈ జిల్లా పోతుంది అని ప్రతి పక్షాలు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు అని ప్రజలు వాళ్ళు చెప్పే మాటలను నమ్మద్దు అని ఆమె అన్నారు. గత ప్రభుత్వం ములుగు జిల్లా జీవో జారీ చేసినప్పటికీ నూతన ప్రభుత్వంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ములుగు జిల్లాకు కావలసిన విధులను నిధులను కేటాయిస్తూ నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలం లో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందాం అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ములుగు జిల్లాను తరలిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు దృశప్రచారం చేస్తున్నారు. నాడు జిల్లా సాధన కోసం పోరాడిన క్రమంలో స్థానిక శాసన సభ్యురాలుగా గతం నుంచి కూడా జిల్లా ఏర్పాటుకు ఎనలేని కృషి పోరాటాలు చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ఏ రోజు కూడా ములుగు జిల్లాను తరలించే ఆలోచన చెయ్యలేదని వెనుకబడిన జిల్లా గా ఉన్న ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మరియు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందు వెళ్తాం. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు నాయకులు తమ వైఖరిని మార్చుకొని అభివృద్ధిలో మాతో కలిసి రావాలని పిలుపునిచ్చారు అన్నారుప్రజల ఆకాంక్ష మేరకు మల్లంపల్లి మండలం కోసం గెజిట్ రాగానే మండలంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ములుగు జిల్లా ఏర్పాటు పోరాటంలో నాడు రేవంత్ రెడ్డి గారు మద్దతుగా తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేవలం రెండు రోజుల ముందు తమ యొక్క స్వలాభం కోసం ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ మరియు మల్లంపల్లి మండలం గా ప్రకటించినప్పటికీ ఏటువంటి జీవో గాని గెజిట్ గాని లేకుండా కేవలం సభలకే పరిమితం చేసిన గత ప్రభుత్వం. రానున్న రోజుల్లో ప్రజల సౌకర్యార్థం ములుగు జిల్లా అభివృద్ధి నూతన రెవెన్యూ డివిజన్ గా ఏటూరు నాగారం నూతన మండలంలో మల్లంపల్లిని ఏర్పాటు చేసి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఈ బాధ్యతలో ప్రభుత్వం కూడా కీలకపాత్ర పోషిస్తుంది అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి లాళ్లలోనే పార్లమెంటు ఎన్నికలు రావడం తద్వారా ఎన్నికల నియమావళికి ప్రభుత్వం లోబడి ఉండడం చేత పలు కీలక అంశాలపై ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నామని ఎన్నికల సమరం పూర్తి అయిన మరుక్షణమే ములుగు జిల్లాకు సంబంధించిన అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతంగం ఎవరు అపోహలకు పోవద్దని కోరారు రానున్న రోజుల్లో నాటి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఇప్పటికే రైతుబంధు దఫాలుగా వేస్తున్న క్రమంలో ప్రతిపక్ష పార్టీలు అవాకులు సేవాకుల కురిపిస్తున్నారు రానున్న ఆగస్టు నెలలో రైతు రుణమాఫీ చేసి రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని నిరూపిస్తామన్నారు.

# బిజెపి మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దు చేస్తుంది

## ప్రభుత్వ విప్ ఆదే శ్రీనివాస్ అన్నాడు.

## రాజేందర్ రావు,నేను జోడెడ్లగా పనిచేస్తాం



వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి ఏప్రిల్ 30:బిజెపి మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దు చేస్తుందనీ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.మంగళవారం మేడిపల్లి మండలంలోని మాచపూర్, వల్లంపల్లి,కల్వకోట,దమ్మన్నపేట గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు..మాచపూర్ మాజీ సర్పంచ్ కుందూరి బాలరాజు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారు మాట్లాడుతూ మే 13 జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో రిజర్వేషన్ల రద్దు కోసమే 400 సీట్లలో గెలిపించాలని ప్రజలను వేడుకుంటున్నారు. దయచేసి ప్రజలారా ఆలోచించండి మన రిజర్వేషన్లు కాపాడుకోవడానికి, దేశంలో రాజ్యాంగం బతకడానికి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించండి..గత నాలుగు మాసాల క్రితం మీ ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరికీ ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజలను మరింత పేదవారీగా మార్చాలని, పసిపిల్లలు తాగే పాలపై కూడా జీఎస్టి వేసిన ఘనత కేవలం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు.దేశంలో మొదటి విడత ఎన్నికలు పూర్తయిన తర్వాత ప్రజానాడి భాజపాకి వ్యతిరేకంగా ఉందని తెలిసి నరేంద్ర మోడీలో ప్రస్టేషన్కు లోనై గతంలో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిసి ప్రధాని హోదాను మరిచి ఇష్టానుసారం మాట్లాడుతున్నారన్నారు..ముస్లింలకి ఆస్తి పంచుతారని అనడం, తాళిబొట్లు లాక్కుంటారని బిజెపి మాట్లాడే మాటలు చూస్తే బీజేపీకి ఓడిపోతామని భయం పట్టుకుందన్నారు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగన్ని అమలు చేస్తానని ప్రమాణం చేసిన నరేంద్ర మోడీ భాగోద్వేగాన్ని రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అన్నారు..వెలిచెర్ల రాజేందర్ రావు సౌమ్యుడు, మృదుస్వభావి విద్య కోవిదుడు వారిని పార్లమెంటుకు పంపిస్తే రాజేందర్ రావు, నేను జోడెద్దుల పనిచేస్తూ మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు

# పదవ తరగతి ఫలితాల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల విజయకేతనం

## మెరుగైన ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులు



దేవరకొండ ఏప్రిల్ 30 వార్తా మిర్రర్ :తెలంగాణ రాష్ట్రంలో నేడు. విడుదల ఎస్ఎస్సీ2024 ఫలితాలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దేవరకొండ విద్యార్థులు విజయభేరి మోగించారు. ఈ ఫలితాలలో విద్యార్థులు సయ్యద్ తూభా మహవీన్, అక్షయ, సహారా, ఆయేషా సిద్ధికా, ఆయేషా అంజుమ్ 10 జీపీఏ కు గాను 10 జీపీఏ సాధించి జిల్లాలోనే అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. వీరితో పాటు 9.6 సాధించిన విద్యార్థులు కే.హర్షిక రాథోడ్, రియా సమేరా, సాయి స్వరూప్, సహిస్తా తస్మిన్, 9.7, 8 మంది విద్యార్థులకు 9.5, 7 గురు విద్యార్థులు మొత్తంగా 47 మంది 9.0 కి పైగా ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సీ.రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృషి, పట్టుదల, ఆత్మ విశ్వాసం తో కష్టపడి చదివితే ఎంతటి గమ్యానైనా చేరుకోవచ్చని మా విద్యార్థులు మరోసారి రుజువు చేశారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంఈఓ మాతృనాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మొత్తం సాధించడం గొప్ప విషయం ఆయన అన్నారు అలాగే 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు యాజమాన్యానికి శుభాకాంక్షలు ఫలితాలు సాధించిన విద్యార్థులకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో త్వరలో "ప్రతిభ పురస్కారాలు"

### పదవ తరగతి, ఇంటర్మీడియట్ ,డిగ్రీ, పీజీలో ఉత్తమ ర్యాంకులు సాధించిన.సగర విద్యార్థులకు ఘనంగా పురస్కారాలు




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో విడుదలైన పదవ తరగతి, ఫలితాల్లో ఉత్తీర్ణులైన సగర విద్యార్థులకు ,తెలంగాణ రాష్ట్ర సగర సంఘం కమిటీ తరపున శుభాకాంక్షలు తెలుపుతూ ,త్వరలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ,డిగ్రీ ,పీజీ లలో ఉత్తమ ర్యాంకులు సాధించిన సగర విద్యార్థులకు, హైదరాబాద్ నగరంలోరాష్ట్రస్థాయి ప్రతిభ పురస్కారాలు రాష్ట్ర కమిటీ తరపున అందజేస్తామని తెలిపారు తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరెక్క సత్యం సగర ,రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, సగర మహిళా సంఘం, యువజన సంఘం నాయకులు తెలిపారు

## పదవ తరగతి ఫలితాల్లో ఎస్పిఆర్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



దేవరకొండ ఏప్రిల్ 30 వార్త మిర్రర్ : దేవరకొండ డివిజన్ స్థాయిలో 2024 పదవ తరగతి ఫలితాల్లో ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థులు 10/10 జిపిఎస్ సాధించి మొదటి స్థానంలో నిలిచారు. ఎస్పీఆర్ స్కూల్లో అత్యధికంగా 10/10 ఏడుగురు విద్యార్థులు సాధించారని పాఠశాల యజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా మెరుగైన ఫలితాలు సాధించిన వారిని ప్రథమ స్థానంలో నిలిచిన వారికి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధిస్తూ ఉన్నత స్థానానికి చేరుకోవాలని వారు ఆశీర్వదించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులు పాఠశాల యజమాన్యం హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ పి ఆర్ స్కూల్ పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..



## సమూహ మీటింగ్ పై జరిగిన దాడిని సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుంది....తాళ్ళ అజయ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 30.. ఏబీవీపీ నాయకులు సమూహ సమావేశంపై చేసిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళ అజయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓయూ లో మాట్లాడుతూ కాకతీయ యూనివర్శిటీలో సమూహ పేరుతో విద్యావంతులు, మేదావులు, వయసురీత్యా పెద్దలు పాల్గొన్నటువంటి మీటింగ్ పై ఏబీవీపీ విద్యార్ధి నాయకులు దాడి కి పాల్పడటాన్ని ఎస్ టిఎస్ఏ ఖండిస్తుందన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం నిబద్ధతతో పనిచేసే సంఘంగా పేరున్న ఏబీవీపీ ఇలాంటి దాడులకు ప్రేరేపించడం సమాజాన్ని విస్మయానికి గురి చేస్తుందన్నారు. జరిగిన దాడి పై ఏబీవీపీ రాష్ట్ర నాయకత్వం స్పందించాలనీ డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు భావ ప్రకటన, స్వేచ్ఛా హక్కు ద్వారా తమ భావాలను వెల్లడించుకునే అవకాశం కల్పించబడిందని ఆ హక్కులను ఎవరు అడ్డుకున్న దేశ పౌరుల హక్కులకు,దేశ సమగ్రతకు భంగం కలిగించే అంశంగా భావించాల్సి వస్తుందన్నారు.చట్టాన్ని చేతిలోకి తీసుకుని రాజ్యాంగ వ్యతిరేక విధానాల సంఘటనలను ప్రేరేపించే ఎలాంటి విధానాలైన సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యతిరేకిస్తుందన్నారు. అణగారిన వర్గాలు ఆధిపత్య వర్గాలను ఎదుర్కోడానికి తమ సమస్యలను,ఆలోచనలను పంచుకోవడానికే భారత రాజ్యాంగం ద్వారా పౌరులకు స్వేచ్ఛ,సమానత్వ హక్కులను కల్పించడం జరిగింది అందులో భాగమే సమావేశాలు ఏర్పాటు చేసుకునే హక్కులు కపించబడ్డాయి తద్వారా భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగిన దేశ సమగ్రతను కాపాడటానికి ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఏబీవీపీ చేసిన దాడిని ఖండిస్తూ జరిగిన సంఘటనపై విద్యార్థి సంఘంగా రాజ్యాంగ హక్కులపై తమ వైఖరిని స్పష్టం చేస్తూ బాధ్యతాయుతంగా స్పందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



## దేవరకొండ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు

దేవరకొండ ఏప్రిల్ 30 వార్త మిర్రర్ పిఏ పల్లి మండలంలోని ఎర్రకుంట తండా గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రమావత్ పీకా,శ్రీను,నరేష్ తో పాటు 20 కుటుంబాలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన చూసి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధరంగా ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,పి ఏ పల్లి మండల అద్యక్షులు ఎల్లయ్య,కొండమల్లేపల్లి మండల పార్టీ ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజీ ఎంపీటీసీ లాలు,మాజీ సర్పంచ్ పాప నాయక్ పాల్గొన్నారు.




# దోపిడీకి పాల్పడ్డ నిందితుడు అరెస్ట్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 30.. రోడ్డుపై నడుస్తున్న మహిళ పై దోపిడీకి పాల్పడ్డ నిందితున్ని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుని వద్దనుండి రూ, 20000 విలువచేసే (ఇయర్ రింగ్స్,మాటీలు) బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపి జగన్ వివరాలు వెల్లడించారు. నార్త్ లాలాగూడ, ఇందిరానగర్ కు చెందిన వి.శాంతమ్మ (65), తనకి కల్లు తాగే అలవాటు ఉండటంతో ఏప్రిల్ 27 తేదీన ఉదయం 10 గంటలకు ఇంటి నుంచి నడుచుకుంటూ లాలాపేట సమీపంలోని కళ్ళు దుకాణానికి వెళ్లి కల్లు తాగింది. కల్లు తాగిన తర్వాత కళ్ళు తిరగడంతో తార్నాక వైపు వెళ్లి, అక్కడి నుండి అడిగ్ మెట్ వైపు వైపు నడుచుకుంటూ వెళ్ళింది. సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో తిరిగి వస్తుండగా హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే నిందితుడు మాణికేశ్వరి నగర్ ప్రాంతానికి చెందిన ఓర్సు గిరి (38) మహిళ పై నుండి ఇయర్ రింగ్స్, మాటీలను లాక్కొని పారిపోయాడు. దీంతో ఆమె చెవులకు గాయాలయి రక్తం కారడంతో పెట్రోల్ బంక్ వద్ద స్పృహ కోల్పోయి పడిపోయింది. చుట్టుపక్కల వారు గమనించి 108,పోలీసు లకు సమాచారం అందించి, గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, మంగళవారం మధ్యాహ్నం సమయంలో నిందితుని తన ఇంటి వద్ద పట్టుకున్నారు. పిఎస్ కు తీసుకొచ్చి విచారించగా నేరం ఒప్పుకున్నట్లు వెల్లడించారు. నిందితుడు లేబర్ కావడంతో మద్యానికి అలవాటు పడి చెడు అలవాట్లకు బానిసయ్యాడు. తన అవసరాలకు డబ్బులు సరిపోకపోవడంతో సులభంగా సంపాదించాలని ఆలోచనతో నేరాలకు పాల్పడ్డట్టు తెలిపారు. సమావేశంలో ఓయూ ఇన్స్పెక్టర్ రాజేందర్, డి.ఐ ప్రదీప్ కుమార్, ఎస్సై రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు



నేరడు గొమ్ము ఏప్రిల్ 30 వార్త మిర్రర్ నేరడు గొమ్ము మండలం ఆదర్శ పాఠశాలలో మంగళవారం నాడు విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత నమోదు చేశారని పాఠశాల ప్రిన్సిపల్ సుజాత అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో పాఠశాలలో 82 మంది విద్యార్థులకు 82 మంది విద్యార్థులు పూర్తి శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో కే భావనశ్రీ 9.7 కేఎల్ రాకేశ్ చౌహన్ 9.5 మానస పూజ జైపాల్ 9.2 జిపిఎస్ సాధించారు. అదేవిధంగా అనూష అనిల్ 9.0 జిపిఎ లను ను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 194 మోడల్ స్కూల్ ఉండగా అందులో 60 పాఠశాలకు 100% రిజల్ట్ నమోదు చేశాయని అందులో నేరడు గోమ్ము మండలం ఆదర్శ పాఠశాల ఉండడం చాలా గర్వంగా ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో శ్రద్ధతో చదివి పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు వారు రాబోయే కాలంలో మెరుగైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆమెకు కోరారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.



## ఘనంగా మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్, మల్కాజ్‌గిరి :సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మధుర నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం వాయుపురిలోని సుమంగలి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. మల్కాజ్‌గిరి ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు అనంత్ యాదవ్, పవన్ కుమార్ ముదిరాజ్, కార్తిక్ మధు రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మధు రెడ్డి ని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





## 10 లో చింతపల్లి ఆదర్శ పాఠశాల 95.6% ఉత్తీర్ణత

### పాఠశాల టాపర్ ఎం. భవాని, ఆదిత్య

చింతపల్లి, వార్త మిర్రర్ ఏప్రిల్ 30 చింతపల్లి మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాల లో పదవ తరగతి పరీక్షకు హాజరైన విద్యార్థులు 95.6% ఉత్తీర్ణత సాధించారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రైసున్నిసా బేగం తెలిపారు.మొత్తం 90 మంది విద్యార్థులు ఉండగా 88 మంది హాజరవగా ఇద్దరు ఫెయిల్ కాగా 86 మంది ఉత్తీర్ణులయ్యారు. 95.6 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను ప్రిన్సిపల్ రైసున్నిసాబేగం, మండల విద్యాధికారి గురువారావు భినందించారు. పాఠశాల టాపర్ గా ఎం. భవాని 9.7, ఆదిత్య 9.7 అదేవిధంగా సిహెచ్ స్వామి 9.3, డి .స్పందన 9.2, ఆర్ .రమాదేవి 9.2, ఆర్ .హారిక 9.2, ఎండి. జావేద్ 9.2, కె. రాధిక 9.0, ఎండి జెబా 9.0, వి. స్పందన 9.0 సాధించినందుకు పలువురు అభినందించడం జరిగింది.

### పట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం శశాంక్ కు 10 జిపిఏ



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఏప్రిల్ 30మార్చినెలలో జరిగిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జయకేతనం ఎగుర వేశారు. యం.శశాంక్ 10 జీపీఏ సాధించడం జరిగింది. అదే విధంగా ముగ్గురు విద్యార్థులు 9.7 జిపిఏ సాధించడం జరిగింది. 9.2 జిపిఏ అంతకన్నా ఎక్కువ మంది విద్యార్థులు సాధించడం జరిగింది. ఫలితాల పట్ల పాఠశాల ప్రధానో పాధ్యాయులు యం.వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు పొగాకు సురేష్ హర్షం వ్యక్తంచేశారు. 10 జిపిఎ సాధించిన విద్యార్థి శశాంకును ప్రత్యేకంగా అభినందించారు.



## పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ జోరు

విశాఖపట్నం, వార్త మిర్రర్ జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, చేయగలిగే పథకాలే మ్యానిఫెస్టోలో పెట్టామని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. చంద్రబాబుది అబద్ధపు మేనిఫెస్టో అని, ప్రజలు నమ్మరని విమర్శించారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన వైసీపీ 2024 ఎన్నికల మ్యానిఫెస్టో కూడా తూచ తప్పకుండా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. 88 వార్డు నాగేంద్ర కాలనీ ప్రాంతంలో వార్డు అధ్యక్షులు ఐతంశెట్టి రేణుక గోపాలకృష్ణ (గోపి), ఇంచార్జ్ దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలని ప్రజలతో కాసేపు ముచటించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డ్ లోను కూడా ప్రజలు వైయస్సార్ పార్టీకి బ్రహ్మరథంపడుతున్నారని గుర్తు చేశారు. వైసీపీ విజయం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు. 88 వ వార్డు టీడీపీ కీ అనుకూలమైన వార్డు అని, ఇక్కడ 14 వార్డుల్లో కంటే అత్యధిక ఓట్లు సాధిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో గత 19 నెలల్లో ఎంతో అభివృద్ధి చేశామని, సొంత నిధులతో పేద కుటుంబాలకు పెన్షన్లు, విద్య, వైద్యానికి నిధులు అందించినట్టు తెలిపారు.నియోజకవర్గం ప్రజలు చూపుతున్న ఆదరణ ఎప్పటికి మరచిపోలేనని అన్నారు. ప్రచార కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి మేనిఫెస్టో హామీలు ఇవే



విశాఖపట్నం వార్త మిర్రర్ 1.మెగా డీఎస్సీపై తొలి సంతకం2.వృద్ధాప్య పెన్షన్ రూ.40003.దివ్యాంగుల పెన్షన్ రూ.60004.18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.15005.ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచితం6.యువతకు 20 లక్షల ఉద్యోగాలు 7.రూ.3000 నిరుద్యోగ భృతి .తల్లి వందనం ఏడాదికి ఒక్కో బిడ్డకి రూ.150009.మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీ10.ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి 11.వలంటీర్లకు గౌరవ వేతనం నెలకు రూ.10,000 12.ఉచిత ఇసుక 13.అన్నా క్యాంటీన్లు 14.భూ హక్కు చట్టం రద్దు 15.ప్రతి ఇంటికి ఉచిత ట్యాప్ కనెక్షన్16.బీసీ రక్షణ చట్టం 17.పూర్ టూ రిచ్ పథకం18.చేనేతకు 200 యూనిట్లు, మరమగ్గాలుంటే 500యూనిట్ల విద్యుత్ ఫ్రీ19.కరెంటు చార్జీలు పెంచం20.బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్21.పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం 22.పేదలకు నాణ్యమైన ఇంటి నిర్మాణం 23.పెళ్లి కానుక రూ.1,00,000/-24.విదేశీ విద్య పథకం25.పండుగ కానుకలు



## వాసుపల్లికి జై కొడుతున్న యువ ఓటర్లు

విశాఖపట్నం వార్త మిర్రర్ దక్షిణంలో మళ్ళీ ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్ కుమార్ గెలవాలని కోరుతూ నూతనంగా ఓటు నమోదు చేసుకున్న యువతిలు సుమారు 30 మంది వైయస్సార్సీపీలో చేరారు. ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం దక్షిణ వైసిపి అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ ని కలిసి జై కొట్టారు. జగన్మోహన్ రెడ్డి తమ విద్య కోసం ఆర్థికంగా భరోసా కల్పించారన్నారు. స్థానికంగా వాసుపల్లి అండగా నిలబడ్డారన్నారు. పార్టీలో చేరిన వారిలో కే అరుణ జి గౌతమి, బీ మేఘన, బి జోష్న, వి లావణ్య, తనుషా, ఎన్. రేష్మ, శ్రావణి, రాజ్యలక్ష్మి హేమలత తదితరులున్నారు.

## అమరేశ్వర్ హత్య కేసులో వైసీపీ నేతను అరెస్టు

## చేయకపోవడం సరికాదు బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: కంచర్ల



విశాఖపట్నం వార్త మిర్రర్ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఎక్కడ చుసిన అరాచకాలు, హత్య రాజకీయాలు నిత్యం జరుగుతున్నాయని జనసేన కార్పోరేటర్ పీతల మూర్తియాదవ్ అన్నారు. మంగళవారం విశాఖ టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరిలోవలోని దళిత యువకుడు అమరేశ్వర్ పై జరిగిన దారుణం విషయములో కనీసం చర్యలు తీసుకో పోవడం సరికాదు అన్నారు. వైసీపీ నేతగా చెప్పుకునే మహిళ దళిత యువకుడు ను ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి అతని నుండి డబ్బు తీసుకొని మరి కొంత మందిని చేరిస్తే వారికి కూడా ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ సుమారుగా మూడు కోట్లు రూపాయిలు వసూలు చేసుకొని, తీరా ఉద్యగం ఇవ్వకుండా సేవ చేసుకునే ఇతడిని ఇబ్బంది పెట్టి అక్రమ సంబంధం అని చెప్పి హత్య చేసి నడి రోడ్ పై పడేసారు. అధికారం ఉంది కాదా అని పోలీసులను అడ్డు పెట్టుకొని ఈ హత్యను మరో కోణంలో మార్చేలా చేస్తున్నారని ఆరోపించారు.ఈ కేసు విషయంలో బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయకపోతే డీజీపీకి ఫిర్యాదు చేస్తామన్నారు.దళిత యువకుడు అమరేశ్వర్ను సినీ పక్కిలో వైసిపి నేతలు రాళ్లతో కొట్టి చంపేశారని ఆరోపించారు. నేరం చేసినది వైసిపి మహిళ నాయకురాలని పదేపదే చెప్తున్నా నేటికీ పోలీసులు ఆమెపై కనీస చర్యలు తీసుకోలేదని ఈ కేసు విషయంలో ఆమెకు సహకరిస్తున్న విశాఖ ఎంపీ సత్యనారాయణ తో పాటు ఆయన అనుచరుడు జీవిలపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత యువకుడు పై ఇంతటి ధర్నానికి పాల్పడిన వైసిపి నేతలపై ఏం చర్యలు తీసుకుంటారని సీఎం జగన్ మోహన్ రెడ్డిని కార్పొరేటర్ మూర్తి యాదవ్ ప్రశ్నించారు. గతంలో దళిత యువకులపై దాడులు జరిగితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించి పోరాటం చేశారని వారికి శిక్ష పడేవరకు పోరాటం కొనసాగించారని విషయాన్ని మూర్తి యాదవ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే ఈ కేసు విషయంలో ఉపకార్ చారిటబుల్ ట్రస్టు అధినేత కంచర్ల అచ్యుతరావు పార్టీలకు అతీతంగా అమరేశ్వర్ కుటంబం కోసం చేస్తున్న పోరాటానికి తమ మద్దతు తెలియజేస్తున్నట్లు మూర్తి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగానే అచ్యుతరావు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.హత్య జరిగిన నాటి నుంచి నేటి వరకూ ఆయా కుటంబానికి ఆర్థిక సాయంతో పాటు అన్ని రకాలుగా ఆదుకుంటున్నామన్నారు. తన కోసం నిత్యం కష్టపడి పనిచేసే వ్యక్తుల కోసం తాను ఎంతటి పోరాటానికైనా సిద్దంగా ఉంటానని, అమరేశ్వర్ తన ట్రస్టులో పనిచేసిన వ్యక్తి కావడంతో ఆయన కోసం తాను ఇంతటి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ హత్య కేసులో ప్రధాన నిందితురాలను అరెస్టు చేయకపోవడం పోలీసుల వైపల్యంగా భావిస్తున్నానని, ఇప్పటికైనా నిందుతులను ఆరెస్టు చేసి ఆయా కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై వైసీపీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లినా నేటికి ఎవ్వరూస్పందించలేదని, బాధిత కుటుంబాన్ని స్ధానిక వైసీపీ నేతులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ నేటికి పరామర్శించకపోవడం సరికాదున్నారు. అయితే ఈ ఘటనకు సంబంధించి కూటిమి పార్టీ నేతలంతా తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. పోరాటం వారు కూడా ముందుకు రావడం బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందనే ఆశాభావం తనకు ఉందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నేత పోతన రెడ్డి, బిజెపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి మురళీమోహన్ రాజు జనసేన పార్టీ నాయకులు నాగలక్ష్మి, పోతు వెంకటప్రసాద్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గున్నారు.

## ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో లో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి

### -బడుగు బలహీన వర్గాలకు సేవచేసేది కాంగ్రెస్ వేముల వీరేశం





చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల పట్టణంలో నిర్వహించిన రోడ్ షో లో మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ర్యాలీని నిర్వహించారనకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీకి ఏ పార్టీ పోటీ లేదు బి ఆర్ యస్ , బీజేపీ రెండు ఒక్కటే నకిరేకల్ నియోజకవర్గం మొత్తం లక్ష ఓట్ల మెజారిటి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ చిట్యాల గఢ మీద ఇంత మంచి ర్యాలీ ని నిర్వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. రాష్ట్రంలోని వేముల వీరేశం అన్నని అత్యధిక మెజార్టీతో గెలిపించారు ఈ తమ్ముని కూడా ఆశీర్వదించండి పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వలు త్వరగా పూర్తి చేసుకుందాం 2009లో రాజ్ గోపాల్ రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ వచ్చింది బడుగు బలహీన వర్గాలకు సేవచేసేది కాంగ్రెస్ పార్టీనే ఇక్కడ ఇండస్ట్రియల్ పార్క్ ను తీసుకోస్తాం మతాలను, కులాలకు చిచ్చు పెట్టే పార్టీ బిజెపి పార్టీ ఆ పార్టీకి అభివృద్ధి గురుంచి పట్టింపు లేదు పేదల గురుంచి ఆలోచన లేదు మీ కష్టాలో మీకు తోడుగా ఉంటానన్ను ఆశీర్వదించండికోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూచిట్యాల మండలం జోష్ చూస్తుంటే భువనగిరి పార్లమెంట్ లో నెం. 1 మెజారిటి వస్తుందనిపిస్తుంది చిట్యాల గఢ కాంగ్రెస్ అడ్డ గతంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎమ్మెల్యే గా ఇక్కడినుండి ప్రతినిధ్యం వహించాడు ఆయనకు ఈ మండలం అంటే చాలా ప్రేమ కారు షెడ్ కి పోయింది కేసీఆర్ ధవాఖాన పోయిండు కవిత జైలుకు పోయింది ఇంకా ఓట్లు అడిగే అర్హత కేసీఆర్ ఉందా అని అడుగుతున్న...ఈ ఎన్నికల్లో ఎవరు ఎక్కువ మెజారిటీ ఇస్తరో మునుగోడుకి నకిరేకల్ కి పోటీ పెట్టుకుందాం చామల కిరణ్ కుమార్ రెడ్డి నా తమ్ముడు తప్పకుండా గెలిపించండి కార్యకర్తలే నా మా బలం బలగం ఈ ర్యాలీ చూసిన తర్వాత బి ఆర్ యస్ బీజేపీ నాయకులు ఓట్లు అడగటం కూడా వెస్ట్ వాళ్లకు డిపాజిట్ కూడా కష్టమే ఆగస్టు 15 లోగా రైతులకు 2 లక్షల రుణం మాఫీ చేస్తమని సీఎం రేవంత్ రెడ్డి మన్న భువనగిరిలో చెప్పారు దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ప్రతి గ్రామంలో అభివృద్ధి చేస్తాంపదవులు ముఖ్యం కాదు, ప్రజలే ముఖ్యం కాంగ్రెస్ ప్రభుత్వం 20 సంవత్సరాలు ఉంటుంది పిలాయి పల్లి ధర్మారెడ్డి కాల్వలు ను పూర్తి చేసుకుందాం..మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించవాలసిందిగా అభ్యర్థించారు..ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, రాష్ట్ర నాయకులు దైద రవిందర్, దుబ్బాక నర్సింహా రెడ్డి,, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ ,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## జనసేన కార్యకర్త లు వైస్సార్ పార్టీ లో చేరారు

విశాఖపట్నం వార్త మిర్రర్ గాజువాక, ఏప్రిల్ 30: 72వ వార్డు చిన్న గంట్యాడకు చెందిన కంఠం రెడ్డి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ సమక్షంలో మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, కార్పొరేటర్ రాజాను రామారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పల్లా చిన్న తల్లి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు కొసిరెడ్డి గణేష్ నాయకత్వంలోపార్టీలో చేరిన వారిలో శిరసపల్లి శ్రీనివాస్, కరణం శివాజీ, పచ్చికోరి రాము, పల్ల దుర్గాప్రసాద్, ఎస్ మహేష్, సిరసపల్లి వరహాలు, సీరం పాండురంగ, సీరం కరణం నాని, కనకరాజు కరణం గోవిందు, కరణం అప్పలరాజు, వానపల్లి సత్తి, వానపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ, మరో పది రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఈ పది రోజులు మనకు కీలకమని, పార్టీలో చేరిన వారు కష్టపడి వైసిపి విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి వస్తే, యువతకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు.

### చింతపల్లి మండల ప్రభుత్వ పాఠశాలల్లో పది విద్యార్థుల విజయకేతనం

### లిమండల విద్యాధికారి గురువారావు వెల్లడి

చింతపల్లి, వార్త మిర్రర్ ఏప్రిల్ 30 చింతపల్లి మండలంలో 9 ప్రభుత్వ పాఠశాలలు, మూడు ప్రైవేటు పాఠశాలలు మార్చి నెలలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం మండల విద్యాధికారి గురువారావు మంగళవారం తెలియజేయడం జరిగింది. ఉత్తీర్ణత వివరాలు ఇలా ఉన్నాయి జెడ్పీహెచ్ఎస్ కుర్మపల్లి9.3 పట్నం ఝాన్సీ, జెడ్ పి హెచ్ ఎస్ వెంకటేశ్వర నగర్ ఎస్. సింధు, ఆర్. హర్షిత9.8, జడ్పీహెచ్ఎస్ కురుమేడు గౌతమ్ ,శివప్రసాద్ 9.7, జెడ్ పి హెచ్ ఎస్ వింజమూరు గౌతమి 9.5, జెడ్ పి హెచ్ ఎస్ గౌరారం సిహెచ్. అంకిత 9.7, జడ్పీహెచ్ఎస్ తీదేడు బి. రాధిక 8.5, జెడ్ పి హెచ్ ఎస్ చింతపల్లి బీనమోని విజయ్ 9.7, ఆదర్శ పాఠశాల ఎం. భవాని, ఎన్. ఆదిత్య 9.7, కస్తూర్బా గాంధీ పాఠశాల జక్కుల తేజ 9.2, మాతృశ్రీ హై స్కూల్ ఎం. రామ్ చరణ్ 10 జిపిఏ, శాంతినికేతన్ హై స్కూల్ కే . జశ్మిత, కె. వికాస్ పటేల్10 జిపిఏ, రెయిన్బో హైస్కూల్ ఎన్. శిరీష 9.8 గా ఉత్తీర్ణత సాధించినందుకు గాను ఆయా పాఠశాలల విద్యార్థులను మండల విద్యాధికారి గురువారావు అభినందించడం జరిగింది.





## భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలిపించి కెసిఆర్ కు కానుక ఇవ్వాలి

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 30నారాయణపురం చౌటుప్పల్ మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం బాలాజీ ఫంక్షన్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పాల్గొనడం జరిగింది. తదనంతరం మాట్లాడుతూ 100 రోజుల కాంగ్రెస్ పాలనలో 2014 కి ముందు ఉన్న దుర్భర పరిస్థితులు వచ్చాయి.కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిన వైనాన్ని ప్రజలకు వివరించి ప్రతి ఒక్క ఓటరుని చైతన్యపరిచి బిఆర్ఎస్ పార్టీకి అత్యధికంగా ఓట్లు వేయించి భువనగిరి ఎంపీ సీటు గెలిపించుకొని కెసిఆర్ కానుక ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త అంకిత బావింత పనిచేయాలన్నారు కొంతమంది నాయకులు స్వార్థంతో స్వప్రయోజనాల కోసం పార్టీ మారిన కార్యకర్తలు ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు అవుతారని ప్రజా ప్రతినిధులు అవుతారని అందరికీపార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ సమావేశంలో సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,కొత్త పర్వతాలు, యాదవ్ మున్సిపాలిటీ మండల ప్రధాన కార్యదర్శిలు గుండెబోయిన వెంకటేష్ యాదవ్, ఢిల్లీ మాధవరెడ్డి,అల్మాస్పేట కృష్ణ, ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ,యాట యోగానందం,మాజీ సర్పంచులు ఎలువర్తి యాదగిరి,మల్లేశం గౌడ్, సుర్కంటి రామిరెడ్డి, తూర్పునూరి నర్సింహ గౌడ్,గంగాదేవి రమేష్, బాబు,శిగ మహేష్, దోర్నాలనరేష్, శివ, చేవగోని మహేష్ గౌడ్,ఆకాష్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.